1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 210 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 26 జూన్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 210 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 26 June 2025 PAGES : 8 PRICE : 3/-

## ప్రభుత్వం నియంతగా మారితే.. ప్రజలే దాన్ని పడగొడతారు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 25)

కాంగ్రెస్ పార్టీపై కేంద్ర హోమంత్రి అమిత్‌షా ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ హయాంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటించిన అత్యవసర పరిస్థితి జాతీయ అవసరం కాదని.. కాంగ్రెస్ ప్రజాస్వామ్య వ్యతిరేక మనస్తత్వానికి అది ప్రతీక అని అమిత్ షా ఆరోపించారు. కేవలం -మిగతా 2లో

## జగన్ చెబుతున్నవన్నీ అబద్ధాలే

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 25)

పర్యటనల్లో తనకు భద్రత కల్పించలేదంటూ వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలన్నీ పచ్చి అబద్ధాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. జగన్ తన పర్యటనల సమాచారాన్ని సరిగ్గా తెలియజేయకపోయినా, మాజీ ముఖ్యమంత్రి హోదాలో నిబంధనల ప్రకారం ఆయనకు పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపింది. రాప్తాడు, తెనాలి, సత్తెనపల్లి, తెనాలి, పొదిలి, గుంటూరు మిర్చియార్డు, కడప, పులివెందులతో పాటు శ్రీసత్యసాయి జిల్లాలో ఇటీవల జగన్ పర్యటించారని ఆ పర్యటనలన్నింటిలోనూ -మిగతా 2లో



## ఉగ్రవాదంపై మా వైఖరిని 'సిందూర్' చాటింది ప్రధాని మోదీ ఉద్ఘాటన



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 25)

"ఆపరేషన్ సిందూర్" ఉగ్రవాదం పట్ల భారత్ అనుసరిస్తున్న కఠిన విధానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం పేర్కొన్నారు. తమ ప్రభుత్వం దేశ ప్రయోజనాల పరిరక్షణ కోసం ఎల్లవేళలా తగిన చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. భారత్‌లో ఉత్పత్తి అయిన ఆయుధాలు ఆపరేషన్ సిందూర్‌లో సత్తా చాటాయని చెప్పారు. ఆధ్యాత్మిక గురువైన శ్రీ నారాయణ గురువుకు, మహాత్మాగాంధీకి మధ్య జరిగిన చారిత్రక సంభాషణకు వందేళ్లు పూర్తైన సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో పాకిస్థాన్ పేరు ప్రస్తావించకుండా ఆయన ఈ వ్యాఖ్య చేశారు. "భారతీయుల రక్తం చిందించిన ఉగ్రవాదులకు ఏ స్థావరమూ సురక్షితం కాదని నిరూపించాం" అని ప్రధాని పేర్కొన్నారు. ఎలాంటి వివక్షలూ లేని బలమైన భారతావనిని కోరుకున్న నారాయణ గురువు ప్రవచించిన ఆదర్శాల ప్రాతిపదికగానే తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించే దిశగా సాగుతోందని వివరించారు. తాను సమాజంలో దోపిడీకి గురైన, వెనుకబడిన వర్గాల ప్రయోజనం కోసం ఏ నిర్ణయం తీసుకున్నా అందుకు సామాజిక సంస్కర్త అయిన నారాయణ గురు స్ఫూర్తిగా నిలిచారని ప్రధాని అన్నారు.

# 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 25)

యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యంగా రాష్ట్రంలో నైపుణ్య శిక్షణ అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. టెక్నాలజీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉన్నత విద్యలో తీసుకురావాల్సిన కొత్త కోర్సులపై అధ్యయనం చేయాలని సూచించారు. ఈ మేరకు సచివాలయంలో మంగళవారం నైపుణ్యాభివృద్ధి శాఖపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. "కృత్రిమ మేధ(ఏఐ) ఉపయోగించి రాష్ట్రం, దేశం, ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగావకాశాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకుని నైపుణ్యం పోర్టల్‌లో పొందుపరచాలి. యువతకు ఈ సమాచారం అందేలా చూడాలి. యువత తమ వివరాలు నమోదుచేయగానే ఆటోమేటిక్‌గా రెజ్యూమే వచ్చేలా పోర్టల్‌ను డిజైన్ చేయాలి.

ఇప్పటికే రాష్ట్రంలో రూ.9.5 లక్షల కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నాం. వీటిద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఈ పెట్టుబడులకు అనుగుణంగా ఉద్యోగాలు సాధించేలా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలి. ఐటీ కోర్సులు చేసిన విద్యార్థుల నైపుణ్యాలను సైతం అంచనా వేయాలి" అని సూచించారు.

**విదేశీ భాషల వర్సిటీ :** "ఏపీ యువతకు గ్లోబల్ స్థాయిలో ఉద్యోగాలు లభించే లక్ష్యంతో పని చేయాలి. జర్మనీ, ఇటలీ, సింగపూర్ సహా వేర్వేరు దేశాల్లో వైద్యారోగ్యం, నిర్మాణం, పర్యాటకం, ఐటీ, లాజిస్టిక్స్, ఉత్పత్తి రంగాల్లో ఉన్న విస్తృతమైన అవకాశాలు దక్కించుకునేందుకు విదేశీ భాషా నైపుణ్యాలను పెంచాలి. ఆయా భాషల్లో శిక్షణ ఇచ్చేందుకు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ప్రత్యామ్నాయాలను పరిశీలించాలి. ఆంగ్లంతోపాటు విదేశీ భాషల విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి సూచించారు.



**క్లస్టర్ల వారీగా శిక్షణ: మంత్రి లోకేశ్ :** రాష్ట్రంలో క్లస్టర్ల వారీగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ చేపడుతున్నట్లు ముఖ్యమంత్రికి మంత్రి నారా లోకేశ్ వివరించారు. రాష్ట్రంలో ఐదు క్లస్టర్లలో నైపుణ్యాలు అందించేందుకు కార్యాచరణ రూపొందించామని తెలిపారు. నైపుణ్య శిక్షణ, ఉద్యోగాల కల్పనలో టోనీ బ్లెయిర్ ఫౌండేషన్‌తో కలిసి ఏపీ పనిచేస్తోందని, ఐటీఐ, పాలిటెక్నిక్‌లలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు పరిశ్రమలతో ఒప్పందాలు -మిగతా 2లో

## మనపై బాధ్యత ఉంచారు, ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి లోకేశ్ పిలుపు

మచిలీపట్నం గెలుపు రాష్ట్రవ్యాప్త విజయానికి నాంది అని వ్యాఖ్య

2



## నోబెల్ ప్రైజ్‌ను వదలని ట్రంప్.. అమెరికా నుంచి అధికారికంగా ప్రతిపాదన..

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 25)

నోబెల్ శాంతి బహుమతి పొందాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆకాంక్ష రోజురోజుకు తీవ్రమవుతోంది. తాజాగా ఆయన పేరును అధికారికంగా నామినేట్ చేశారు. అమెరికా ప్రతినిధుల సభ సభ్యుడు బడ్డీ కార్టర్ ఈ మేరకు నార్వేలోని నోబెల్ కమిటీకి ఓ లేఖను పంపించారు. "అసాధ్యమనుకొన్న సంక్షోభాల్లో కూడా వేగంగా ఒప్పందాలు చేయించడంలో ట్రంప్ కీలక పాత్ర



పోషించారు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య శాంతి ఒప్పందం కుదర్చడంలో చరిత్రాత్మక పాత్ర పోషించారు. దీంతోపాటు ప్రపంచంలోనే ఉగ్రవాదులను పోషించే అతిపెద్ద దేశానికి అత్యంత వినాశకర ఆయుధం అందకుండా చేశారు. ఆయన నాయకత్వాన్ని నోబెల్ ప్రైజ్‌తో గుర్తించాలి" అని కోరారు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య 12 రోజుల నుంచి జరుగుతున్న యుద్ధాన్ని ఆపుతూ ఆయన ఒప్పందం కుదిర్చారు. సాధారణంగా నోబెల్ శాంతి బహుమతికి ఆయా దేశాల జాతీయ పార్లమెంట్ సభ్యులు, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, ఇతరులు నామినేషన్లను సమర్పించవచ్చు. మరోవైపు నోబెల్ శాంతి బహుమతి తనను వరించకపోవచ్చని ఇటీవల కాలంలో ట్రంప్ తీవ్ర నిరాశ వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ట్రూత్‌లో పోస్టు చేస్తూ "నేను ఏం చేసినా.. నాకు నోబెల్ ప్రైజ్ రాదు. భారత్-పాక్ మధ్య యుద్ధం ఆపినా.. సెర్బియా - కొసావో మధ్య పోరాటాన్ని -మిగతా 2లో

## జగన్‌ను రాజకీయాల నుంచి బహిష్కరించాలి

(షణ్ముఖ వెలుగు, విశాఖపట్నం, జూన్ 25)

నేరపూరిత ఆలోచనలు చేసే జగన్ లాంటి వ్యక్తిని రాజకీయాల నుంచి శాశ్వతంగా బహిష్కరించే అవకాశాలను రాజ్యాంగనిపుణులు పరిశీలించాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మానవత్వం, జాలి, దయ లేని అలాంటి వ్యక్తి ప్రజాజీవితంలో ఉండటానికి తగరన్నారు. విశాఖలో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జగన్ వ్యవహార శైలిపై గంటా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బెట్టింగ్, బ్లేడ్ బ్యాచ్ సభ్యుల పరామర్శకు భారీ ఏర్పాట్లతో హాజరవుతున్న జగన్.. తన వాహనం కిందపడి మరణించిన సింగయ్య కుటుంబాన్ని పరామర్శించకపోవడం అన్యాయమన్నారు. సింగయ్య వైకాపా కార్యకర్తని, వేరే పార్టీలకు సింగయ్య మరణంతో సంబంధం ఏముందని జగన్ ప్రశ్నించడం ఘోరమని విమర్శించారు.దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా జగన్ మాటలు: అధికారంలో ఉండగా ప్రతిపక్ష నాయకులకు జగన్ అడుగడుగునా ఆటంకాలు సృష్టించిన విషయాన్ని గంటా గుర్తుచేశారు. వైకాపా హయాంలో చంద్రబాబును తన ఇంటినుంచి 12 గంటలు బయటకు కదలనివ్వలేదని, జైల్లో ఉన్న చంద్రబాబును పరామర్శించడానికి వచ్చిన -మిగతా 2లో



## రహస్యంగా న్యూక్లియర్ బాలిస్టిక్ మిస్సైళ్ల తయారీ చేపట్టిన పాక్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 25)

పాకిస్థాన్ రహస్యంగా ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను అభివృద్ధి చేస్తున్నట్లు వాషింగ్టన్‌లోని నిఘా సంస్థలు పేర్కొన్నాయి. వీటికి 5,500 కి.మీ. కంటే ఎక్కువదూరం ఉన్న లక్ష్యాలను ఛేదించగలిగే సామర్థ్యం ఉంటుందని సమాచారం. యూఎస్ నిఘా సంస్థలు రూపొందించిన ఓ నివేదిక ప్రకారం.. ఇస్లామాబాద్‌లోని ఉగ్రసంస్థలే లక్ష్యంగా భారత్ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్.. చైనా సహాయంతో తమ ఆయుధాలను అభివృద్ధి చేసుకోవాలని భావించింది. అందుకు అనుగుణంగానే అమెరికాలోని పలు లక్ష్యాలను తాకగలిగే సామర్థ్యం ఉన్న ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను ఆ దేశం రహస్యంగా అభివృద్ధి చేస్తోంది. అటువంటి ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను పాక్ అభివృద్ధి చేయాలని గానీ, కొనుగోలు చేయాలని గానీ ప్రయత్నిస్తే.. వాషింగ్టన్ ఆ దేశాన్ని అణ్వాయుధ ప్రత్యర్థిగా గుర్తిస్తుందని అగ్రరాజ్యానికి చెందిన అధికారులు పేర్కొన్నట్లు ఆ నివేదికలో వెల్లడించింది. అమెరికాకు సంభావ్య ముప్పును కలిగించే లేదా అణ్వాయుధాలు కలిగిఉన్న ఏ దేశాన్ని అయినా అగ్రరాజ్యం తన ప్రత్యర్థిగా ప్రకటిస్తుందని తెలిపింది. నివేదిక ప్రకారం ప్రస్తుతం రష్యా, చైనా, ఉత్తర కొరియాలను అమెరికా శత్రువులుగా పరిగణిస్తోంది. కొంతకాలంగా పాకిస్థాన్ స్వల్ప, మధ్యస్థ-శ్రేణి క్షిపణులను అభివృద్ధి -మిగతా 2లో

## సమీకరించే భూములన్నింటికీ.. ఒకే రకం ప్యాకేజీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 25)

రాజధాని అమరావతిలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, ప్రపంచస్థాయి విద్యాసంస్థలు, ఆసుపత్రులు, మౌలిక వసతుల కల్పన తదితర భవిష్యత్తు అవసరాల దృష్ట్యా.. మరింత భూమిని సమీకరించేందుకు రాష్ట్ర మంత్రిమండలి పచ్చజెండా ఊపింది. ఈ మేరకు సీఆర్‌డీఏ రూపొందించిన 'ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ ల్యాండ్ పూలింగ్ స్కీమ్ (ఫార్ములేషన్ అండ్ ఇంప్లిమెంటేషన్) రూల్స్ 2025'కు ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో రాజధాని భూసమీకరణ సహా వివిధ అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా, రాష్ట్రానికి ఆర్థికశక్తిగా రూపుదిద్దేందుకు.. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మరింత భూమి అవసరమని, దీన్ని దృష్టిలో పెట్టుకుని భూసమీకరణ నిబంధనలు 2025 రూపొందించినట్లు తెలిపారు. 2015నాటి భూసమీకరణ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని.. -మిగతా 2లో

## జగన్ చెబుతున్నవన్నీ అబద్ధాలే

అవసరమైన మేర భద్రత కల్పించామని వివరించింది. ఆయన త్వరలో నెల్లూరు పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో కావాల్సిన భద్రత ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపింది. అదనపు ఎస్పీ స్థాయి అధికారి నుంచి హోంగార్డు స్థాయి వరకూ వందలమందిని ఈ విధులకు కేటాయిస్తున్నామని పేర్కొంది. 'జగన్ రాప్తాడు పర్యటనకు 506 మంది పోలీసు సిబ్బందిని, 5 స్పెషల్ పార్టీ బృందాల్ని, ఏపీఎస్పీ బెటాలియన్ల నుంచి రెండు బృందాల్ని కేటాయించాం. సత్తెనపల్లి పర్యటనకు 679 మంది పోలీసు సిబ్బందిని, 15 రోప్‌పార్టీలను వినియోగించాం. గుంటూరు మిర్చియార్డు పర్యటనకు వెళ్లినప్పుడు 123 మంది పోలీసులను, 2 రోప్ పార్టీలను, తెనాలి పర్యటనలో 123 మంది పోలీసులను.. రెండు రోప్ పార్టీలను పెట్టాం. శ్రీ సత్యసాయి జిల్లాలో మురళీనాయక్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తే 394 మందితో భద్రత కల్పించాం. ఆయన పులివెందులకు వెళ్లినప్పుడు 71 మంది పోలీసు సిబ్బందిని, రోప్‌పార్టీలను ఏర్పాటుచేశాం' అని ప్రభుత్వం ఆ ప్రకటనలో వివరించింది.

**వైకాపా మూక నుంచి ప్రజలకే రక్షణ కల్పించాలి**

'జగన్ పర్యటనల తీరు చూస్తుంటే ఆయనకు భద్రత కల్పించటం కాదు.. ఆయన సైకో మూక నుంచి ప్రజలకే రక్షణ కల్పించాల్సిన అవసరముంది. ఆయనకు ప్రధాన ప్రతిపక్ష నేత హోదా లేకపోయినా ప్రభుత్వం ప్రొటోకాల్ కల్పిస్తోంది. ప్రజాస్వామ్యంలో నిరసనలకు అవకాశమివ్వాలనే ఉద్దేశంతో జగన్ పర్యటనలకు తగిన భద్రత కల్పిస్తున్నాం. ఆయన సైకో మూకలు, బ్లేడ్ బ్యాచ్, గంజాయి, బెట్టింగ్ ముఠాలను వెంటపెట్టుకుని వెళ్తూ రెచ్చగొడుతున్నా సంయమనం పాటిస్తున్నాం. అయినా వైకాపా శ్రేణులు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయి' అని ప్రకటనలో వివరించింది. 'వైకాపా శ్రేణులను రెచ్చగొడుతూ, ఉన్మాదుల్ని వెంటేసుకుని తిరుగుతూ.. తన కారు కిందే పార్టీ కార్యకర్తను తొక్కించుకుంటూ వెళ్లిన జగన్ తప్పు ఒప్పుకోకుండా తిరిగి ప్రభుత్వంపైనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. వైకాపా కార్యకర్తలు రప్పా, రప్పా నరికేస్తానంటూ రెచ్చగొట్టేలా ఫ్లెక్సీలు పెడుతుంటే.. అందులో తప్పేముందని ఎదురు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వాటిని ఉపేక్షించవద్దని పోలీసులకు ఆదేశాలిచ్చాం' అని ఆ ప్రకటనలో పేర్కొంది.

## 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

కుదుర్చుకున్నామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో 1,164 ఉద్యోగమేళాలు నిర్వహించగా.. ఇప్పటి వరకు 61,991 మందికి ఉద్యోగాలు లభించినట్లు లోకేశ్ వివరించారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ పొందినవారిలో 74,834 మందికి ఉద్యోగాలు లభించాయని తెలిపారు. నైపుణ్య పోర్టల్‌లో రిజిస్ట్రేషన్లు, శిక్షణ, సర్టిఫికేషన్, ఉపాధి కల్పనతోపాటు పరిశ్రమలతో అనుసంధానం, విదేశీ భాషల్లో శిక్షణ వరకూ వివరాలు పొందుపరుస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఇప్పటికే మంగళగిరి నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన నైపుణ్య గణనకు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు.

**ఈ ఏడాది ఒక్కో నియోజకవర్గంలో 1,500 ఉద్యోగాలు**

"స్వర్ణాంధ్ర-2047 విజన్ ప్రణాళికలకు అనుగుణంగా రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాలు కల్పించాలి. ఆరో తరగతి నుంచి పీజీ వరకూ నైపుణ్యాభివృద్ధి అందించే అంశాలపై దృష్టిపెట్టాలి. వచ్చే పదేళ్లను దృష్టిలో ఉంచుకుని యువతకు నైపుణ్యాన్ని పెంచాలి. విద్యాసంస్థలతో పరిశ్రమలను అనుసంధానం చేసి, నైపుణ్యశిక్షణపై కార్యాచరణ చేపట్టాలి. నేషనల్ స్కిల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ప్రమాణాలను నిర్ధారించాలి. ఆధార్, అపార్ ఐడీలతో అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్‌ను అనుసంధానం చేయాలి. ఈ ఏడాది ఒక్కో నియోజకవర్గంలో కనీసం 1,500 ఉద్యోగాలు కల్పించేలా ఉద్యోగ మేళాలు నిర్వహించాలి" అని ఆదేశించారు.

## నోబెల్ ప్రైజ్‌ను వదలని ట్రంప్.. అమెరికా నుంచి అధికారికంగా ప్రతిపాదన..

నిలిపినా తనకు మాత్రం బహుమతి లభించదు" అని విచారం వ్యక్తం చేశారు.

**ప్రతిపాదన విరమించుకొన్న ఉక్రెయిన్ సభ్యుడు..**

ట్రంప్ పేరును ఉక్రెయిన్‌కు చెందిన చట్టసభ సభ్యుడు ఒలెక్సాండర్ మెరెఝ్కో కూడా నోబెల్‌కు ప్రతిపాదించారు. కానీ, అమెరికా అధ్యక్షుడు రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడంలో విఫలం కావడంతో ఇప్పుడు తాజాగా ఆ నామినేషన్‌ను ఉపసంహరించుకొంటున్నట్లు ప్రకటించారు. తనకు ట్రంప్‌పై నమ్మకం పోయిందని ఆయన ఈసందర్భంగా వ్యాఖ్యానించారు. తాను అధికారంలోకి వచ్చిన 24 గంటల్లో ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ఆపుతానని ఎన్నికల వేళ ట్రంప్ హామీ ఇచ్చారు. ఆయన ప్రతిపాదించిన శాంతి ఒప్పందాన్ని ఉక్రెయిన్ అంగీకరించినా.. రష్యా ఒప్పుకోలేదు. ఇటీవల ట్రంప్ పేరును పాకిస్థాన్ ప్రభుత్వం నోబెల్ ప్రైజ్‌కు నామినేట్ చేసింది. ఆ మర్నాడే ఆయన ఇరాన్‌పై బంకర్ బస్టర్ బాంబులతో దాడులు చేయించారు. ఈ పరిణామాలతో ఒక్కసారిగా పాక్ షాక్‌కు గురైంది. తమ పొరుగుదేశం పైనే ట్రంప్ విరుచుకుపడటంతో ఏం చేయాలో పాలుపోలేదు. చివరికి పాక్ ప్రతిపక్షాలు ఆ ప్రభుత్వాన్ని తప్పుపట్టాయి. నోబెల్ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఇక భారత్ కూడా పాక్‌తో ఘర్షణను ట్రంప్ ఆపలేదని పలుమార్లు తేల్చిచెప్పింది.

**మొదటిపేజీ తరువాయి**

## జగన్‌ను రాజకీయాల నుంచి బహిష్కరించాలి

పవన్‌కల్యాణ్‌కు, యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ పర్యటనలకు అనేక ఆటంకాలు సృష్టించారన్నారు. వీటన్నింటినీ మరచిపోయి తాను అధికారంలో ఉండగా ఎవరి పర్యటనలూ అడ్డుకోలేదని జగన్ చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. వైకాపా కోసం కష్టపడిన సోదరి షర్మిలను ఆస్తి కోసం దూరం పెట్టారని, తల్లి విజయమ్మను అత్యంత అవమానకరంగా పదవి నుంచి దించేశారని గంటా శ్రీనివాసరావు వరుస విమర్శలు గుప్పించారు.

## సమీకరించే భూములన్నింటికీ.. ఒకే రకం ప్యాకేజీ

రైతులకు అనుకూలంగా ఉండేలా నిబంధనలు తయారు చేశామని వివరించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని సాగు చేసే వారైతే.. 2019 ఏప్రిల్ 1 నాటికి వారి ఆధీనంలో భూమి ఉండాలని పేర్కొన్నారు. ఆమోదించిన ప్రధానాంశాలు ఇలా ఉన్నాయి.

## రహస్యంగా న్యూక్లియర్ బాలిస్టిక్ మిస్సైళ్ల తయారీ చేపట్టిన పాక్

చేయడంపై దృష్టిసారించింది. ప్రస్తుతం ఆ దేశం దగ్గర ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు లేవు. 2022లో దాయాది దేశం భూమి ఉపరితలం నుంచి ఉపరితలం వరకు మధ్యస్థ-శ్రేణి బాలిస్టిక్ క్షిపణి షాహీన్-%ııı%ని, 2023లో మధ్యంతరశ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'ఘౌరీ'ని పరీక్షించింది. కాగా గతేడాది పాకిస్థాన్ లాంగ్-రేంజ్ బాలిస్టిక్-క్షిపణి కార్యక్రమానికి అగ్రరాజ్యం పలు ఆంక్షలు పెట్టింది. ఈ క్షిపణి కార్యక్రమాన్ని పర్యవేక్షించే ప్రభుత్వ యాజమాన్యంలోని రక్షణ సంస్థ నేషనల్ డెవలప్‌మెంట్ కాంప్లెక్స్, మరో మూడు సంస్థలతోను అమెరికన్ సంస్థలు వ్యాపారం చేయకుండా నిషేధించింది. పాక్ అటువంటి మిస్సైల్స్ తయారుచేయడం తమకు సైతం ముప్పేనని తెలిపింది. కాగా అమెరికా పక్షపాతంతో ఇటువంటి చర్యలు తీసుకుంటోందని పాక్ విమర్శలు చేసింది. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న సమయంలో కూడా భూతలం నుంచి భూతలం పైకి తాము 450 కి.మీ. రేంజ్ అబ్దాలి వెపన్ సిస్టమ్ క్షిపణిని ప్రయోగించినట్లు ఇస్లామాబాద్ వెల్లడించింది.

## మనపై బాధ్యత ఉంచారు, ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి

రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో గొప్ప బాధ్యతను అప్పగించారని, వారి నమ్మకాన్ని నిలబెడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మచిలీపట్నం అంటే తెలుగుదేశం పార్టీ అని, ఇక్కడ గెలిచినప్పుడే రాష్ట్రవ్యాప్తంగా విజయం ఖాయమైందని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంత్రి కొల్లు రవీంద్రపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఆయన పార్టీ కోసం, చంద్రబాబు నాయుడు కోసం ధైర్యంగా నిలబడ్డారని లోకేశ్ ప్రశంసించారు. అదేవిధంగా, మచిలీపట్నంలో అనేక వేధింపులు ఎదుర్కొన్నప్పటికీ, పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపునూ అందుకుని, కార్యక్రమాలను విజయవంతం చేసిన కార్యకర్తలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి హాజరయ్యేందుకు వచ్చిన తాను, ముందుగా కార్యకర్తలతో సమావేశం కావడానికే ప్రాధాన్యత ఇచ్చానని, ఇకపై నాయకులందరూ నియోజకవర్గ పర్యటనల్లో తొలుత కార్యకర్తలతో సమావేశం కావాలని సూచించారు.

**గత కష్టాలను మరువొద్దు, అహంకారం తగదు**

ఈ రోజు తాను మచిలీపట్నం వస్తుంటే దారిపొడవునా పోలీసులు పహారా కాస్తున్నారని, గతంలో మనపై అక్రమ కేసులు బనాయించిన వారే ఇప్పుడు సెల్యూట్ కొడుతున్నారంటే అది ప్రజాస్వామ్యం గొప్పతనమని లోకేశ్ అన్నారు. చంద్రబాబు నాయుడిది సాధారణమైన మొండి ధైర్యం కాదని, 1996లో రాజమండ్రి సెంట్రల్ జైలును ఆధునీకరించిన ఆయన్నే, 2014-19 మధ్య ఆయన కట్టించిన బ్లాక్‌లోనే అక్రమంగా నిర్బంధించారని గుర్తుచేశారు. జైలు నుంచి చంద్రబాబు పులిలా బయటకు వచ్చారని వ్యాఖ్యానించారు.

అధికారంలో ఉన్నప్పుడు అందరూ గౌరవిస్తారని, అయితే పార్టీ నాయకులు కష్టకాలాన్ని ఎన్నటికీ మర్చిపోకూడదని హితవు పలికారు. పార్టీ కోసం కంటిచూపు కోల్పోయిన చెన్నుపాటి గాంధీ, మంజులారెడ్డి, అంజిరెడ్డి తాత, తోట చంద్రయ్య వంటి వారి త్యాగాలే మనకు ఆదర్శమని పేర్కొన్నారు. "అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలా వ్యవహరించాలి. మన సమస్యల్ని మనమే పరిష్కరించుకుందాం. అంతర్గతంగా పోరాడాలి. జగన్ రెడ్డిపై కంటే మూడు రెట్లు ఎక్కువగా పార్టీలో పోరాడాను. పార్టీ ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ కట్టుబడి ఉండాలి" అని లోకేశ్ స్పష్టం చేశారు.

**సంక్షేమం, అభివృద్ధి మన అజెండా**

దేశంలో ఏ పార్టీకీ సాధ్యంకాని విధంగా 94 శాతం సీట్లను కూటమి కైవసం చేసుకుందని లోకేశ్ తెలిపారు. ప్రజలకు మనం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నామని, పెద్దఎత్తున కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది నుంచే నిరుద్యోగ భృతిని కూడా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. మహిళలను గౌరవించాలనేది టీడీపీ నినాదమని, అది మన ఇంట్లోనే మొదలుకావాలని సూచించారు. 50 శాతం పనులు మగవారు, 50 శాతం పనులు ఆడవారు చేయాలనే అంశాన్ని పాఠ్యాంశాల్లో చేర్చామన్నారు.

జులై 5న జరిగే మెగా పేరెంట్స్-టీచర్ మీటింగ్‌లో తల్లుల ఆశీర్వాదం తీసుకోవాలని కోరారు. ఏటా మూడు సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామని, ఇప్పటివరకు 2 కోట్ల సిలిండర్లను పంపిణీ చేశామని తెలిపారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి సబ్సిడీ మొత్తాన్ని మహిళల ఖాతాల్లో జమచేస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధాప్య పింఛను రూ.4 వేలు, దివ్యాంగుల పింఛను రూ.6 వేలు, పూర్తిగా అంగవైకల్యం ఉన్నవారికి రూ.15 వేల పింఛను అందిస్తున్నామని వివరించారు.

**జూలై 2 నుంచి 'సుపరిపాలనలో-తొలి అడుగు'**

కూటమి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను జులై 2 నుంచి 'సుపరిపాలనలో-తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తీసుకెళ్లాలని లోకేష్ పిలుపునిచ్చారు. పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని భరోసా ఇచ్చారు.

**వైసీపీ నేతల తీరు మారలేదు**

వైసీపీ నేతలు ఇప్పటికీ అహంకారపూరితంగానే మాట్లాడుతున్నారని, ప్రతిపక్ష నేత జగన్ రెడ్డి ఇప్పటికీ ప్రజలను, కార్యకర్తలను కలవడం లేదని లోకేశ్ విమర్శించారు. "రెడ్ బుక్ పేరు చెబితేనే ఒకరికి గుండెపోటు వచ్చింది, మరొకరికి బాత్‌రూమ్‌లో జారి చేయి విరిగింది. మేం చట్టప్రకారం ముందుకు వెళ్తున్నాం," అని అన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అహంకారానికి పోకుండా, సౌమ్యంగా ఉంటూ అందరికీ అందుబాటులో ఉండాలని సూచించారు. "ప్రజలు మనపై బాధ్యత పెట్టారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి. కష్టపడి ప్రజల సమస్యలను పరిష్కరించాలి" అని ఉద్ఘాటించారు.

**డబుల్ ఇంజన్ సర్కార్‌తో ప్రగతి**

ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందని లోకేశ్ తెలిపారు. ఏపీకి అవసరమైన అన్ని సహాయ సహకారాలను ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్నారన్నారు.

ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో 3 లక్షల మందితో యోగాసనాలు వేయించి గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించి, మోదీకి కానుకగా అందించామని గుర్తుచేశారు. కూటమి పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తాయని, కూటమిని మరింత బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం, పార్టీ అనేవి జోడెద్దుల బండి వంటివని, రెండింటినీ సమన్వయంతో నడిపేందుకు కష్టపడి పనిచేస్తున్నామని అన్నారు. మాటల్లో కాకుండా చేతల్లో కార్యకర్తలను గౌరవిస్తామని స్పష్టం చేశారు.

## ప్రభుత్వం నియంతగా మారితే.. ప్రజలే దాన్ని పడగొడతారు

తన పదవిని కాపాడుకోవడానికి మాత్రమే అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ 1975, జూన్ 25న అత్యవసర పరిస్థితిని విధించారన్నారు. ఆ సమయంలో దేశంలో పత్రికా స్వేచ్ఛను హరించివేశారని, న్యాయవ్యవస్థ చేతులు కట్టేశారని, సామాజిక కార్యకర్తలను జైళ్లలో బంధించారని షా పేర్కొన్నారు. దీంతో ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడ్డారని తెలిపారు. ప్రభుత్వం నియంతలా మారినప్పుడు, దానిని పడగొట్టే శక్తి ప్రజలకు ఉంటుందని ఈ రోజు అందరికీ గుర్తు చేస్తోందని షా అన్నారు.

అత్యవసర పరిస్థితి సమయంలో దేశంలోని ప్రజలు ఎన్నో హింసలు, బాధలు ఎదుర్కొన్నారని అమిత్ షా అన్నారు. అప్పుడు వారు ఎదుర్కొన్న సమస్యలను నేటితరానికి తెలియజేయడానికి భాజపా ప్రభుత్వం జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో ప్రతి భారతీయుడిలో వ్యక్తిగత స్వేచ్ఛ, ప్రజాస్వామ్య రక్షణ వంటి విషయాలపై అవగాహన కల్పించడమే తమ ఉద్దేశమని అన్నారు. తద్వారా కాంగ్రెస్ వంటి నియంతృత్వ శక్తులు మళ్లీ అటువంటి భయానక సంఘటనలను పునరావృతం చేయకుండా ఉంటాయని వ్యాఖ్యానించారు. సరిగ్గా 50 ఏళ్ల క్రితం 1975 జూన్ 25న ఇందిరాగాంధీ ప్రభుత్వ హయాంలో దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించారు. అంతర్గత కారణాల వల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లినట్లు పేర్కొంటూ నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 352 కింద ఎమర్జెన్సీ ప్రకటించారు. ఈ కాలంలో దేశ పౌరులు, పత్రికల ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ తీవ్ర అణచివేతకు గురయ్యాయి. సుమారు 1.5 లక్షల మంది జైలు పాలయ్యారు. 1977, మార్చి 21 వరకు ఇది కొనసాగింది. దీంతో నాటి పరిస్థితులను వ్యతిరేకిస్తూ.. కేంద్ర ప్రభుత్వం బుధవారం దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించనుంది. కేంద్రమంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో దిల్లీలో నేడు 'ప్రజాస్వామ్య యాత్ర'ను ప్రారంభించనున్నారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కులు, ఎమర్జెన్సీ నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలపై అవగాహన పెంచేందుకు ఈ యాత్రను దేశవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ వెల్లడించింది.

## క్షయ (టిబి) వ్యాధి లేని భారతదేశంకు కృషి చేయాలి

### అడిషనల్ సెక్రటరీ నేషనల్ హెల్త్ మిషన్ ఆరాధన పట్నాయక్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 25)

క్షయ (టిబి) వ్యాధి లేని భారతదేశంకు కృషి చేయాలని అడిషనల్ సెక్రటరీ నేషనల్ హెల్త్ మిషన్ ఆరాధన పట్నాయక్ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లను కోరారు. బుధవారం సాయంకాలం ఆరాధన పట్నాయక్ అడిషనల్ సెక్రటరీ నేషనల్ హెల్త్ మిషన్ వారి ద్వారా ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి టిబి ముక్త్ భారత్ కొరకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...దేశ వ్యాప్తంగా టిబి వ్యాధిని గుర్తించడానికి గాను ప్రచార వ్యూహం ఈనెల రెండవ తేదీ నుండి మొదలైనదని దీనిని 100 రోజులపాటు కొనసాగించి నిర్వహించడం చేయాలని ,అందులో భాగంగా మొదటి దశలోనే టిబి ఉండొచ్చు అన్న అనుమానం వచ్చినవారికి వెంటనే సరైన మందులు అందజేయాలని , అలాగే పోర్టబుల్ ఎక్స్రే మిషన్ మరియు న్యూక్లి ఆసిడ్ అప్లికేషన్ టెస్ట్ ( నాట్ ) ద్వారా పరీక్షలు నిర్వహించి టిబి ని గుర్తించిన వెంటనే వారికి ఆరు నెలల పాటు మందులు మరియు మంచి పోషకాహారం నిక్షయ పోషణ యోజన ద్వారా అందజేయాలని కోరారు.టిబి వ్యాధి ముందస్తు గుర్తింపుకొరకు ప్రజలను , స్వచ్ఛంద సంస్థలను విద్యార్థులను మరియు 23 ప్రభుత్వ విభాగాలను చైతన్యపరిచి మైనింగ్ ప్రాంతాలు, పట్టణ మురికివాడలు, గిరిజన ప్రాంతాలు, నిర్మాణ స్థలాలు మొదలైన వాటిపై దృష్టి పెట్టి వ్యాధి ఉన్న వ్యక్తులను గుర్తించాలని వారి వల్ల ఇతరులకు వ్యాధి సోకకుండా వారికి పరిశుభ్రత పై అవగాహన కల్పించి వారు ఎల్లప్పుడూ మాస్క్ ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచి పోషక ఆహారం నిశ్చయ పోషణ యోజన ద్వారా అందించే చర్యలు మరియు మందులు అందించే చర్యలు తీసుకోవాలని కోరారు.టిబి తో పాటు మధుమేహం,లివర్ ,కిడ్నీ వ్యాధి, హెచ్ఐవి మరియు ఏ ఇతర వ్యాధితో బాధపడుతున్న వారిని ఆసుపత్రిలో చేర్పించి వారికి ప్రత్యేకమైన చికిత్స అందజేయాలని తెలియజేశారు.జిల్లా స్థాయిలో కాల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని,జిల్లా స్థాయి కాల్ సెంటర్ ద్వారా చికిత్స పూర్తయిన తర్వాత 2 సంవత్సరాల పాటు టిబి చరిత్ర ఉన్న వారందరినీ ఫాలో-అప్ చేయాలని కోరారు. టిబి వ్యాధి మరణాలను తగ్గించడానికి పోషకాహారము మరియు మందులు అందించి వ్యాధి నివారణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం కు జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన సూచనల మేరకు జిల్లాలో 3 లక్షల 42 వేల 9 వందల 65 మంది ఉన్నారని, వారిలో 15 వేల 9 వందల 85 మందికి స్క్రీనింగ్ చేయడమైనదని, వారిలో 39 మందికి క్షయ వ్యాధి నిర్ధారణ జరిగినట్లు ఆయన తెలిపారు.ప్రధానమంత్రి టీవీ ముక్త్ భారత్ అభియాన్ క్షయ వ్యాధిగ్రస్తులను పోషకాహార సహాయం కోసం నిశ్చయమిత్ర (అంటే క్షయ వ్యాధిగ్రస్తుల దత్తత) లో జేరి టీబీ నిర్మూలనలో భాగస్వామ్యులుగా ప్రతినెలా 700 రూపాయలు విలువ గల పౌష్టికాహారం ఆరు నెలలు పాటు సహాయం అందించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి తెలిపారు. (6 నెలలు కి 4200 ఒక వ్యక్తికి). ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, వారి కార్యాలయపు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ ప్రతిభ విద్యార్థి సుంకె యశ్వంత్‌కు టీఎస్ లాసెట్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 25)



శ్రీ ప్రతిభ జూనియర్ కాలేజీలో విద్యాభ్యాసం పొందుతూ, మరోసారి తన ప్రతిభను నిరూపించాడు విద్యార్థి సుంకె యశ్వంత్. ఈరోజు విడుదలైన టీఎస్ లాసెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 605వ ర్యాంకు (హాల్ టికెట్ నెం: 22532303411) సాధించాడు. ఇటీవల విడుదలైన ఏపీ లాసెట్‌లో రాష్ట్ర ర్యాంక్ 133 రావడంతో పాటు, ఇంటర్మీడియట్ రెండో సంవత్సరంలో 1000 మార్కులకు 985 మార్కులు సాధించి అన్ని రంగాల్లో అద్భుత విజయాలు సాధించాడు. ఈ సందర్భంగా ప్రతిభ విద్యాసంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లూరి సీతా రామాంజనేయులు, సీఈఓ నల్లూరి జయప్రకాశ్ నారాయణ్ , యశ్వంత్‌ను అభినందిస్తూ, "నీ విజయాలను ఇక్కడే ఆపకుండా, గొప్ప న్యాయవాదిగా ,న్యాయమూర్తిగా ఎదగాలి" అని ఆశీర్వదించారు.



జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

## కోర్టు భవన సముదాయానికి అవసరమైన 2.80 ఎకరాల భూమి సిద్ధంగా ఉంచాం

4

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ఫీజు బోర్డులెక్కడ..?



### ప్రయివేటు పాఠశాలల దోపిడీపై తల్లిదండ్రుల ఆవేదన

### విద్యాశాఖ హెచ్చరికలకే పరిమితమా..?

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జూన్ 25)

పాఠశాలలన్నింటిలో ఫీజుల వివరాలతో కూడిన బోర్డులు తప్పకుండా వేలాడదీయాలి. ఎవరైనా, ఎక్కడైనా బోర్డులు ఏర్పాటు చేయకపోతే ఊరుకునే ప్రసక్తి లేదు. కచ్చితంగా ఏ తరగతికి ఎంత ఫీజు వసూలు చేస్తున్నారో ప్రకటించాలి. ప్రభుత్వం ప్రకటించిన ఫీజులకు ఒక్కపైసా కూడా అదనంగా తీసుకోవడానికి వీల్లేదు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే సంబంధిత పాఠశాల గుర్తింపును రద్దు చేస్తామని విద్యాశాఖ అధికారుల చేస్తున్న హెచ్చరికలకే పరిమితమవుతున్నాయి. ఆచరణలో విఫలమవుతున్నాయి. మరొక పక్క తమ నోటికి వచ్చిన మొత్తాన్ని ఫీజుగా చెప్పడం... ఆపై డిస్కౌంట్ పేరుతో ఐదో.. పదో తగ్గించడం... లేదంటే అందిన కాడికి వసూలు చేయడం... ఆపై పుస్తకాలు, ఇతర ఖర్చుల పేరుతో అదనంగా బాదేయడం... ఏ తరగతికి ఎంత ఫీజో బయటికి చెప్పకపోవడం... నచ్చినంత దోచేయడం... తమ బిడ్డలను మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే తల్లిదండ్రుల ఆశను 'సొమ్ము చేసుకోవడం'... కీలకమైన ఫీజు బోర్డులు మచ్చుకైనా పెట్టకపోవడం... ఒక్కో విద్యార్థికి ఒక్కోరకమైన ఫీజు వసూలు చేయడం ప్రైవేటు పాఠశాలలకు ప్రతి ఏటా ఆనవాయితీగా కొనసాగుతోంది. నాలుగైదు రోజుల క్రితం ప్రయివేటు పాఠశాలలో పుస్తకాల పేరుతో చేస్తున్న దోపిడీ పై షణ్ముఖ వెలుగు దినపత్రికలో ఓ కథనం ప్రచురితమైంది...దీంతో కొంత విద్యాశాఖ అధికారులు పాఠశాలలకు నోటీసులు ఇచ్చినా ఫలితం లేదని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు....!

**సౌకర్యాలు అంతంత మాత్రమే**

పోనీ వసూలు చేస్తున్న ఫీజులకు తగ్గట్టు సౌకర్యాలైనా ఉంటున్నాయా అంటే అవీ ఉండడం లేదు. విద్యాశాఖ అధికారులు పదే పదే హెచ్చరించడం వల్ల జిల్లాలో గతంలో కొన్ని పాఠశాలల వద్ద ఫీజుల వివరాలు పొందుపరుస్తూ బోర్డులను ఉంచేవారు. విద్యాశాఖ అధికారులు ఆ బోర్డులను ఎప్పుడూ చూడడం గానీ.. పాఠశాలలను తనిఖీలు చేయడం గానీ లేకపోవడంతో ఇప్పుడు బోర్డులను తీసేశారు. సుమారు 90 శాతం పాఠశాలల్లో ఇప్పుడు ఫీజుల బోర్డులు కనిపించడం లేదు. అధికారులు సైతం ఈ ఏడాది దీనిపై తూతూ మంత్రంగా చెప్పడం తప్ప... పెద్దగా దృష్టి పెట్టక "పోవడం విశేషం. అధిక శాతం యాజమాన్యాలు ఫీజులను అమాంతం పెంచేసి... గుట్టుచప్పుడు కాకుండా తల్లిదండ్రు ల నుంచి వసూలు చేస్తున్నాయి. ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో 485కి పైగా ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ఎల్ కేజీకి రూ. 20 వేల నుంచి రూ.40 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఆ తరువాత యూకేజీ, ఒకటి, రెండు, తరగతుల నుంచి పదో తరగతి వరకు ఏటా కనీసం రూ.10 వేల నుంచి 20 వేల





వరకూ పెంచుకుంటూపోతున్నాయి.

**ప్రతి ఏటా ఫీజు పెంపు :** ఒక్కో తరగతికి ఏటా సగటున రూ. 5వేల నుంచి రూ.7 వేల వరకూ పెంచుతున్నాయి. దీనికి అదనంగా భవన సముదాయం సెస్, పాఠ్య పుస్తకాలు, బ్యాగులు, దుస్తులు, కల్చరల్, బస్సు, క్రీడల ఫీజులంటూ బాదేస్తున్నారు. వాస్తవానికి అధిక శాతం పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేవు. క్రీడల సంగతి ప్రైవేటు పాఠశాలలు ఏనాడో పక్కన పెట్టేశాయి. ఏటా అన్నిచోట్లా ఇదే పరిస్థితి. ప్రాథమిక తరగతులు మొదలు టెక్నో పేరుతో అదనపు బాదుడు తల్లిదండ్రులకు భారమవుతోంది. చిన్నా, పెద్ద తరగతుల మధ్య తేడా లేకుండా పుస్తకాలకే రూ. వేలల్లో వసూలు చేస్తున్నారు. పాఠశాలలు తెరిచేసరికి ప్రతి ప్రైవేటు పాఠశాలలోనూ కచ్చితంగా బోర్డులు వేలాడదీయాలని ఈ ఏడాది అధికారులు హెచ్చరించినప్పటికీ ఎక్కడా అవి కనిపించడం లేదు. విద్యాశాఖ అధికారులు కేవలం హెచ్చరికలకే పరిమితమవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఫీజు, పుస్తకాలు, ఇతరత్రా వాటికి సంబంధించి ధరలకు బోర్డులు బయట ప్రదర్శించేలా చర్యలు చేపడితే బాగుంటుందని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.

**ఉపాధ్యాయుల అర్హతలూ ప్రకటించాలి :** అన్ని ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న సిబ్బంది విద్యార్హతలతో కూడిన బోర్డులను సైతం కచ్చితంగా తల్లిదండ్రులు చూసుకున్నాకే తమ పిల్లలను చేర్చుకుంటారు. కానీ విద్యార్హతలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేస్తున్నవి వేళ్ల మీద లెక్కపెట్టవచ్చు. చాలా పాఠశాలలు కనీస అర్హతలు లేని వారిని సైతం ఉపాధ్యాయులుగా నియమించుకుంటున్నాయి. అర్హత ఉన్న వారిని నియమిస్తే అధిక మొత్తంలో జీతాలు చెల్లించాల్సి వస్తుంది. అందుకే పది, ఇంటర్ చదివిన వారిని ఉపాధ్యాయులుగా చేర్చుకుంటూ వారితోనే నెట్టుకొస్తున్నాయి. ప్రాథమిక స్థాయిలో ఎల్కేజీ, యూకేజీ, ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు కేవలం తరగతి గదిలో కూర్చోబెడితే చాలనే ధోరణి అనేక పాఠశాలల్లో ఉంటోంది. ఇంటికి వెళ్లే సమయంలో వారికి నోట్ పుస్తకాల్లో హోంవర్క్ కుప్పలు, తెప్పలుగా ఇచ్చేస్తూ ఇంటి దగ్గర తల్లిదండ్రులతో పరోక్షంగా బోధన చేయించుకుంటున్నారు. కానీ ఈ విషయం తెలియని తల్లిదండ్రులు హోంవర్క్ ఇంత ఎక్కువ ఇస్తున్నారంటే పాఠశాలల్లో ఇంకెంత ఎక్కువ బోధిస్తున్నారోననే భ్రమల్లో ఉంటున్నారు.

**పాఠశాల మారాలంటే నరకం**

ఒకసారి ఒక పాఠశాలలో చేరిన తరువాత అక్కడ నచ్చినా... నచ్చకపోయినా పడి ఉండాల్సిందేనన్న ధోరణి కొన్ని పాఠశాలల యాజమాన్యాలు అవలంబిస్తున్నాయి. తమ పిల్లాడిని మరో పాఠశాలకు మారుస్తామని తల్లిదండ్రులు అంటే... వచ్చే ఏడాదికి సంబంధించిన ఫీజులు మొత్తం కట్టాకే వెళ్లాలని వేధిస్తున్నారంటూ తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. తల్లిదండ్రులకు వేరే ఊరికి బదిలీ అయిపోయి వెళ్తున్నా వారు పూర్తిస్థాయిలో ఫీజులు చెల్లిస్తే తప్ప విద్యార్థులకు టీసీలు ఇవ్వకుండా వేధిస్తున్న పాఠశాలలు అనేకం ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలల దోపిడి పై విద్యాశాఖాధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాఠశాలలో చేర్పించుకునే క్రమంలో యాజమాన్యాలు ఫీజులు తగ్గించి చేర్పించుకుంటాయి. ఒక వేళ తల్లిదండ్రులకు నచ్చకో, లేదా బదిలీ అవుతున్న వారు వేరే పాఠశాలకు బదిలీ చేయాలి తమ పిల్లవాడికి టీసీ ఇవ్వాలని కోరితే కొన్ని పాఠశాలల యాజమాన్యాలు నాలుగు సంవత్సరాల పాటు మీ పిల్లవాడు ఇక్కడ చదువుతామంటేనే ఫీజులు తగ్గించామని లేకుంటే మీరేమైనా మాకు బంధువులా మొత్తం ఫీజు చెల్లించి టీసీ తీసుకుపోవాల్సిందేనని హుకుం జారీ చేస్తున్నారు. గత్యంతరం లేక గొడవలు పడలేక తల్లిదండ్రులు ప్రయివేటు పాఠశాలల యాజమాన్యానికి తలవించి డబ్బులు చెల్లించి టీసీలు తీసుకుంటున్న పరిస్థితి ఉంది.

**తక్షణ చర్యలు తీసుకోవాలి**

ఫీజులపై పారదర్శకత, బోర్డుల ప్రదర్శన, సిబ్బంది అర్హతల బోర్డులు, ఫీజు తేడాల నిర్మూలన వంటి విషయాల్లో విద్యాశాఖ మరింత కఠినంగా వ్యవహరించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఒక్క హెచ్చరికలతో సరిపెట్టకుండా తదుపరి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విద్యా రంగం సేవామూలకమై ఉండాలి, వ్యాపారదోపిడీకి నిలయంగా కాకూడదు. ఫీజుల విషయంలో పారదర్శకత లేకపోవడం, అధికారుల నిర్లక్ష్యం, పాఠశాల యాజమాన్యాల స్వేచ్ఛాదూరిత వైఖరితో తల్లిదండ్రులు తీవ్రంగా విసిగిపోతున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు నిద్రలేచి ప్రత్యక్ష తనిఖీలు నిర్వహించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటేనే మార్పు సాధ్యం.

# ఎవరీ నారాయణ...?

### ఏడు సంవత్సరాలుగా ఒకే చోట ఉద్యోగం

### మార్కాపురం క్లస్టర్ ఏపీడి ఆఫీసులో చక్రం తిప్పుతున్న "సిఓ"

### నన్ను బదిలీ చేసే దమ్మెవరికి లేదంటూ ప్రగల్భాలు

### ఏపిడి పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న పట్టించుకోని జిల్లా అధికారులు

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జూన్ 25)

అతను మార్కాపురం క్లస్టర్ లోని ఏపీ డి దగ్గర కంప్యూటర్ ఆపరేటర్ కానీ అతను చేసే పనులు మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా ఉంటున్నాయి. లంచం ఇస్తే చాలు ఏ పని అయినా చేసేందుకు వెనుకాడని నైజం అని ఉపాధిహామీ పథకం మార్కాపురం క్లస్టర్‌లో జోరుగా ఈయన చరిత్ర వినిపిస్తున్నారు సిబ్బంది. అతనికి సంబంధంలేని విషయాలలో కూడా వేలు పెడుతూ ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు తలనొప్పిగా మారాడు. నిజానికి ఏపీడి చెప్పిన పనులు చేయడం ఇతని పని. కానీ ఏపిడి ఎక్కడికి వెళితే అక్కడికి ఇతను కూడా వెళతాడు. అక్కడ ఉన్న కింద స్థాయి ఉద్యోగులను ఏపీడి పేరు చెప్పి బెదిరించి డబ్బులు వసూలు చేస్తాడు అనేది మార్కాపురం ఉపాధిహామీ సిబ్బందికి ఎరిగిన సత్యం. మార్కాపురం క్లస్టర్‌లో ఏడు మండలాలు ఉంటే ఏడు మండలాలకి ఎంక్వైరీ పేరిట టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కింద స్థాయి ఉద్యోగులు నిత్యం కుమిలిపోతున్నారు. ఉపాధి కూలీలకి పనులు పెట్టాలన్నా, డబ్బులు వేయాలన్నా వెనకడుగు వేస్తున్నారు. రోజు వారి హాజరు ఏదైనా పంచాయితీలో సాంకేతిక కారణాల వలన ఆగిపోయి ఎడిట్ ఆప్షన్ కావాలి అంటే డబ్బులు సమర్పించాల్సిందే. అది కూడా ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క రేటు.... ఒక్కొక్క పంచాయతీకి ఒక్కొక్క రేటు. ప్రభుత్వ ఉద్యోగస్తులు మూడు సంవత్సరములు ఒకే చోట పనిచేస్తే వారికి స్థాన చలనం కల్పిస్తారు. కానీ ఇతను ఉద్యోగంలో చేరి ఏడు సంవత్సరాలు దాటిన ఇతడిని మార్చేందుకి జిల్లా పీడీ సైతం జంకుతున్నారంటే ఇతని అంగ, అర్థ బలం ఏ మేర పని చేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఇందుకు ప్రధాన కారణం అతను తీసుకునే మామూళ్ళలో ఏ అధికారికి ఎంత ఇస్తున్నాడో అతనికి తప్ప మరెవరికి తెలియదు. అదే అతని పోస్టు పదిలం కావడానికి ఆయుధంగా ఉందని ప్రచారం జోరుగా సాగుతోంది. మరి ఇప్పటికైనా జిల్లా పీడీ ఏడు సంవత్సరాల నుంచి ఒకే చోట పని చేస్తున్న నారాయణను బదిలీ చేస్తారో లేక మౌనంగా చూస్తూ ఉండిపోతారో వేచి చూడాల్సిందే...!



# పరామర్శల పేరుతో కార్యకర్తలను చంపుతున్నారు

### జగన్ ఉనికి కోసమే పరామర్శ యాత్రలు

### జగన్‌కు కార్యకర్తలు అంటే ప్రేమ లేదు

### జగన్ తీరుతో ప్రజలకు రక్షణ కరువు

### 2026 నాటికి వెలుగొండను పూర్తి చేస్తాం

### రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 25)

పరామర్శల పేరుతో జగన్ తన కార్యకర్తలను చంపుతూ రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలకు తెరలేపుతున్నారని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ఒంగోలులోని ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ జగన్ పర్యటనలు కారణంగా రాష్ట్రంలో ప్రజలకు రక్షణ కరువైందన్నారు. పొగాకు రైతుల పరామర్శ పేరుతో పొదిలి పట్టణంలో అమరావతి మహిళలను అవమానపరిచిన ఘటనను పురస్కరించుకొని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తెలుగు మహిళా నాయకుల పై, పోలీసులపై, ప్రజలపై వైసీపీ శ్రేణు ల పై దాడులకు (తరువాయి 4లో...)



# పరామర్శల పేరుతో కార్యకర్తలను చంపుతున్నారు



దిగారు అన్నారు. అలాగే పల్నాడులో జగన్ మాటలు నమ్మి బెట్టింగులకు పాల్పడి, అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్న వ్యక్తిని ఏడాది తర్వాత పరామర్శించేందుకు జగన్ వెళ్ళాడన్నారు. అయితే భద్రత దృష్ట్యా పోలీసులు కేవలం 3 వాహనాలకు అనుమతి ఇచ్చి 100 మందితో పరామర్శ కార్యక్రమం చేపట్టాలని సూచించిన జగన్ తన బల ప్రదర్శనను కొనసాగించారన్నారు. వచ్చే వారికి గజ మాలలు, డీజే బాక్సు భారీ ర్యాలీలతో పనేందన్నారు. జగన్ ఉద్దేశపూర్వకంగానే భారీ ర్యాలీ నిర్వహించారు అన్నారు. జగన్ కాన్వాయ్ ఆ పార్టీకి చెందిన వ్యక్తిని గుద్దినా పట్టించుకోకుండా పక్కకి చెట్ల గుట్టల్లోకి లాగి పడేసి ఎలా వెళ్లారు అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రిగా, గౌరవప్రదమైన పదవిలో ఉన్న వ్యక్తి చావు బతుకుల మధ్య ఉన్న వ్యక్తులను పరామర్శిస్తారని పేర్కొన్నారు. జగన్కు కార్యకర్తలు అన్నా కనీసం బాధ్యత లేదన్నారు. గాయపడిన కార్యకర్తను పక్కకు లాగేసి తన బల ప్రదర్శన కొనసాగించారు అన్నారు. కనీసం 108 కూడా ఫోన్ చేయలేదని. హాస్పిటల్ కి తరలించేందుకు ఎవరిని పురమాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రజల ప్రాణాలను ఫణంగా పెట్టి జగన్ తన. పర్యటనలను కొనసాగిస్తున్నారు అన్నారు. ఇప్పటికైనా కార్యకర్తలు జగన్ తీరు పట్ల జాగ్రత్త వహించాలని హితోపలికారు.

**2026 నాటికి వెలుగొండ పూర్తి**

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును 2026 సంవత్సరం నాటికి పూర్తి చేస్తామని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు. జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యి ఉంటే మరో 20 సంవత్సరాలు అయినా వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాదన్నారు. చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కోసం అహర్నిశలు పని చేస్తున్నారన్నారు. చాలా పనులు పూర్తిగా కాకుండానే మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేయటం ఏంటని ఎద్దేవా చేశారు. పూర్తి చేసేది తెలుగుదేశం ప్రభుత్వమే అని పేర్కొన్నారు. సమావేశంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, దర్శి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు భవన సముదాయానికి అవసరమైన 2.80 ఎకరాల భూమి సిద్ధంగా ఉంచాం

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 25)**

జిల్లా కోర్టు భవన సముదాయానికి అవసరమైన 2.80 ఎకరాల భూమి సిద్ధంగా ఉంచామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. రాజధాని అమరావతి నుంచి సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రమైన బాపట్ల పట్టణంలో జిల్లా కోర్టు భవన సముదాయానికి కావలసిన భూమి సిద్ధంగా ఉంచినట్లు జిల్లా కలెక్టర్ సిసిఎల్ఏ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లారు. కోర్టు నిర్మాణానికి పది ఎకరాల భూమి కావాలని న్యాయమూర్తి కోరినట్లు చెప్పారు. అందుబాటులో ఉన్న 2.80 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదేనన్నారు. భూమికి సంబంధించిన దస్త్రాన్ని సంబంధిత న్యాయమూర్తికి పంపుతామని చెప్పారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాల అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. బాపట్ల జిల్లాలో 7,602 సి సి ఆర్ సి కార్డులు రైతులకు ఇచ్చామన్నారు. జిల్లా కోర్టుల నిర్మాణానికి అవసరమైన భూమిని న్యాయశాఖకు కేటాయించాలని సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. వాటికి సంబంధించిన దస్త్రాలను తక్షణమే న్యాయశాఖకు బదలాయింపు చేయాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ అర్జీలపై ఆడిట్ నిర్వహించాలన్నారు. జాతీయ రహదారులకు భూ సేకరణ వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్‌డిఓ పి గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కనకరాజు, వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, కలెక్టరేట్ ఏఓ మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.



## ఒంగోలు తాలూకా హత్యకేసు
## ఆళ్ల సాంబశివరావు ఇంటిపై పోలీసుల సోదాలు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 25)**

ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసు విచారణ వేగవంతంగా సాగుతోంది. సదరు కేసు విచారణ అధికారి ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు గారు, నాగులప్పల పాడు ఎస్సై రజియా సుల్తాన్, సంతనూతలపాడు ఎస్ఐ అజయ్ కుమార్ వారి సిబ్బంది కలసి అమ్మనబ్రోలులోని ఆళ్ల సాంబశివరావు ఇంటిలో సోదాలు నిర్వహించారు. సాంబశివరావు ఇంట్లో ముద్దాయిలకు సంబంధించి ఆర్థిక లావాదేవీలు, చెక్కులు, ప్రామిసరీ నోట్లు, కీలకమైన పత్రాలు, ఖాతాల పత్రాలు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు, రికార్డింగ్స్ వంటి పలు అంశాలను అధికారులు పరిశీలించారు. ఇంకా కేసుకు సంబంధించి మరిన్ని ఆధారాలు, నిందితుల సంబంధాలు వెలుగులోకి తీసుకురావడం పై పోలీసులు దృష్టి సారించారు. ముప్పా సురేష్ ఇంటి వద్ద వారి కుటుంబ సభ్యులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఆర్టీవో శ్రీ చందనకి మార్కాపురం పలకలను బహూకరించిన బిజెపి అసెంబ్లీ ఇన్చార్జ్ పివి కృష్ణారావు




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 25)**

ఆర్టీవో శ్రీ చందనకి మార్కాపురం పలకలను బిజెపి అసెంబ్లీ ఇన్చార్జ్ పివి కృష్ణారావు బహూకరించారు. బుధవారం మార్కాపురం పట్టణంలో ఆర్టీవో కార్యాలయం నందు డివిజన్ స్థాయి అధికారిణి ఆర్టీవో శ్రీ చందనను మర్యాదపూర్వకంగా కలిసి మార్కాపురం ప్రసిద్ధి కాంచిన పలకలను బహుకరించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతంలో కార్మికులు వలస కూలీలు ఎక్కువమంది ప్రయాణాలు చేస్తుంటారని ప్రమాదాలు జరగకుండా చూడాలని మద్యం సేవించి వాహనాలను డ్రైవ్ చేస్తున్న వాళ్ల పై కఠినంగా చర్యలు తీసుకోవాలని మార్కాపురం డివిజన్లో పరిధిలో రోజు ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు పి. ఆంజనేయులు, జి. సతీష్, శివ ప్రసాద్, ముస్లిం మైనార్టీ నాయకులు రఫీ, అంకిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి
**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 25)**

మాచర్ల పట్టణ సమగ్రాభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, చైర్మన్ మదార్ సాహెబ్, పలువురు కౌన్సిలర్లు భేటీ అయ్యారు. పట్టణ మౌళిక వసతుల కల్పనకై మున్సిపల్ అధికారులు తయారు చేసిన ప్రణాళికలను ఎమ్మెల్యేకు కమిషన్ వేణుబాబు వివరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో దాదాపు రూ. 3 కోట్లతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్ల పనులు ఎంతవరకు వచ్చాయని ఎమ్మెల్యే ఆరా తీశారు. వీటి నిర్మాణాలకు త్వరగా టెండర్లకు పిలిచి. పనులు ప్రారంభించాలని సూచించారు. పట్టణ శివారు ప్రాంతంలో రోడ్లు, తాగునీరు, లైటింగ్ వంటి మౌళిక సదుపాయాలపై నివేదిక తయారు చేసి, వారం రోజుల్లో అందజేయాలని ఆదేశించారు. పట్టణాభివృద్ధికి ఇంకా మరిన్ని గ్రాంట్లు ద్వారా నిధులు రానున్నాయని, ప్రజా సమస్యలను గుర్తించి, పనులకు సంబంధించిన నివేదికలను తయారు చేయాలని ఆయన సూచించారు.

# మాదకద్రవ్య రహతి సమాజ సాధనే లక్ష్యం
**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 25)**

మాదకద్రవ్య రహిత సమాజాన్ని సాధించేందుకు అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఈ దిశగా విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ నెల 26వ తేదీ అంతర్జాతీయ మాదకద్రవ్య రహిత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టే కార్యక్రమ నిర్వహణ పై జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, ఏఎస్పీ నాగేశ్వరరావులతో కలిసి బుధవారం ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గురువారం గుంటూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి అవగాహన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొంటున్నట్లు ఆమె తెలిపారు. దీనికి అనుబంధంగా అన్ని జిల్లాలలోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినందున జిల్లా కేంద్రమైన ఒంగోలులో గురువారం మధ్యాహ్నం నుంచి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు చెప్పారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని, అనంతరం అక్కడి నుంచి అద్దంకి బస్టాండ్ సెంటర్ వరకు ప్రత్యేక ర్యాలీ ఉంటుందని ఈ సందర్భంగా వారు వివరించారు. విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఆశా వర్కర్లు, ఇతర ఉద్యోగులు, అంగన్వాడి సిబ్బంది, వివిధ వర్గాల ప్రజలను ఈ ర్యాలీలో భాగస్వాములను చేయాల్సి ఉందని కలెక్టర్ చెప్పారు. ఈ దిశగా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ర్యాలీలో పాల్గొనే వారికి అవసరమైన ముందస్తు వైద్య సహాయం అందించేలా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమం నిర్వహించబోతున్నందున చేయాల్సిన ఏర్పాట్ల పై పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మధ్యాహ్నం నుంచి ఈ కార్యక్రమం ఉంటుందని, నగరంలో ప్రత్యేక ట్రాఫిక్ ఆంక్షలు విధించాల్సి ఉంటుందన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పదార్ధాలను వివరించేలా రూపొందించిన పోస్టర్లను, నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రూపొందించిన ప్రత్యేక క్యూఆర్ కోడ్‌ను ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు ఆవిష్కరించారు. ఈ క్యుఆర్ కోడ్‌ను స్కాన్ చేసి పేరు, ఇతర వివరాలను నమోదు చేస్తే డ్రగ్స్ వినియోగ వ్యతిరేక ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సర్టిఫికెట్ జనరేట్ అవుతుంది. ఈ సమావేశంలో డిఆర్ఓ బి చిన ఓబులేసు, ఐసిడిఎస్ పిడి సువర్ణ, మెప్మా పీడీ శ్రీహరి, డిఆర్డిఏ పిడి నారాయణ, ఎక్సైజ్ ఎస్ఈ ఆయేషా బేగం, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, స్టెప్ సీఈఓ శ్రీమన్నారాయణ, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డిటిసి సుశీల, దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ కళ్యాణి, డీఈవో కిరణ్ కుమార్, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, డిసిపిఓ దినేష్ కుమార్, ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, మహిళా పిఎస్ డిఎస్పి రమణ కుమార్, ఏఆర్ డిఎస్పి కే శ్రీనివాసరావు, పలువురు సిఐలు, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**





**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 25)**

కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తోందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో కారంపూడి మండలం, ఒప్పిచర్ల కు చెందిన టీడీపీ కార్యకర్త కోట కోటయ్య మృతి చెందాడు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వం తీసుకున్న కోటయ్య కుటుంబ సభ్యులకు బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి ప్రమాద భీమా రూ. 5 లక్షల నగదు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత. కార్యకర్తల కష్టాలను ఎరిగి, నిత్యం వారి అభ్యున్నతి కోసం పార్టీ అధినేత చంద్రబాబు పరితపిస్తూ ఉంటారని పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తను ఆపత్కాలంలో భీమా ద్వారా ఆదుకోవడం గొప్ప విషయమన్నారు. ప్రమాదాల్లో కుటుంబ సభ్యులను కొల్పోయిన కుటుంబాలకు పార్టీ ప్రమాద భీమా కొంతమేరకు అండగా నిలుస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మస్తాన్ వలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి





**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 25)**

పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ మస్తాన్ వలి (70), ఆయన కుమారుడు షేక్ జాకీర్ (35) లు అనారోగ్యంతో ఒకే రోజు మృతి చెందారన్న వార్త తన మనసును ఎంతగానో కలచివేసిందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అవేదన వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని సవేరా లాడ్జి వీధిలో నివాసం ఉంటున్న మస్తాన్ వలి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే జూలకంటి, ఆయన తనయుడు గౌతమ్ రెడ్డి, కూటమి పార్టీల పెద్దలు పరామర్శించారు. ఇంటి పెద్దను, ఎదిగిన కుమారుడిని ఒకే రోజు కొల్పోవడం బాధకరమని విచారం వ్యక్తం చేశారు. కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనంతరం వారి కుటుంబానికి ఎమ్మెల్యే జూలకంటి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మాచర్ల పట్టణ కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# నాటు సారా రహిత జిల్లాగా బాపట్ల

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 25)

నాటు సారా రహిత జిల్లాగా బాపట్ల నిలిచిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. నవోదయం 2.0 నాటు సారా నిర్మూలన కమిటీ జిల్లా స్థాయి సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. ఈ సందర్భంగా రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. నాటు సారా ఉత్పత్తిని బాపట్ల జిల్లాలో పూర్తిగా అరికట్టామని జిల్లా కలెక్టర్ చెప్పారు. నవోదయం 2.0 కింద నాటు సారా నిర్మూలనపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నవోదయం 2.0 ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు గడిచిన రెండు నెలల్లో విస్తృతంగా దాడులు నిర్వహించి 5,240 లీటర్ల నాటు సారా ధ్వంసం చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామస్థాయి, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో కమిటీలు నియమించామన్నారు. కమిటీలు సమర్థంగా పనిచేయడంతోనే 17 గ్రామాలలో నాటుసారా తయారుచేసే వ్యక్తులను గుర్తించామన్నారు. 42 కేసులు నమోదు చేశామన్నారు. 34 మందికి పునరావాస కల్పనకు చర్యలు తీసుకున్నామన్నారు. 64 మందిని బైండోవర్ చేశామన్నారు. బైండోవర్ చేసిన వారిని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారులు దత్తత తీసుకున్నారన్నారు. వారిలో సత్ప్రవర్తన వచ్చేవరకు నిరంతర పర్యవేక్షణ ఉంచాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో నాటు సారాను పూర్తిగా అరికట్టడంపై అధికారులను అభినందించారు. ఎన్ఫోర్స్మెంట్ దాడులు నిరంతర ప్రక్రియగా జరగాలన్నారు. గ్రామాలలో కమిటీలు బాగా పనిచేయాలని సూచించారు. నాటు సారా ఉత్పత్తి లేని జిల్లాగా బాపట్లను చేయడానికి అధికారులు ఎంతో కృషి చేశారని వివరించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన పలు సూచనలు చేశారు. నాటు సారా రహిత జిల్లాగా బాపట్లను చేయడమే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేశారని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ సహాయ కమిషనర్ హేమంత్ నాగరాజు తెలిపారు. బాపట్ల, చీరాల, రేపల్లె, నగరం మండలాలలో నాటు సారా ఉత్పత్తి గతంలో జరిగేదని చెప్పారు. నాటు సారా నియంత్రణకు సమగ్ర ప్రణాళికతో అధికారులు చేసిన కృషిని అభినందించారు. ఈ సమావేశంలో రహిత జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, కమిటీలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# రహదారి భద్రత నియమాల మీద అవగాహన సదస్సు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 25)

ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయం ఒంగోలు నందు స్కూలు, కాలేజీ బస్సుల డ్రైవర్లకు రహదారి భద్రత నియమాల మీద అవగాహన సదస్సు, మెడికల్ అండ్ హెల్త్ చెకప్ , కంటి పరీక్షలు జరిగాయి. కార్యక్రమంలో ఉప రవాణా కమిషనర్ ఆర్ సుశీల, మోటార్ వాహనం తనిఖీ అధికారులు కె రామచంద్రరావు, ఎల్ సురేంద్ర ప్రసాద్, జి భాస్కరరావు, యు ధర్మేంద్ర సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారి మాట్లాడుతూ స్కూలు, కాలేజీ బస్సు డ్రైవర్లు అందరూ విధిగా యూనిఫారం ధరించాలని, మద్యం తాగి, అధిక వేగంతో వాహనమును నడప రాదని సరైన పత్రాలు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం ఉప రవాణా కమీషనర్ ఆర్ సుశీల కిమ్స్ అండ్ రిమ్స్ హాస్పిటల్ డాక్టర్స్ వారి సారథ్యంలో కంటి పరీక్షల , మెడికల్ హెల్త్ చెకప్ శిబిరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్కూల్, కాలేజి బస్సుల డ్రైవర్ లు దాదాపుగా 150 మంది పాల్గొన్నారు. వారికి షుగర్, బిపి, కంటి పరీక్షా, ఊపిరితిత్తుల పరీక్షలు చేయటం జరిగింది. అనంతరం రక్తదానం చేసిన డ్రైవర్లకు ఆర్ సుశీల, ఉప రవాణా కమీషనర్, ఒంగోలు వారు సర్టిఫికేట్ అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయలక్ష్మి, అప్తమలజి, డాక్టర్ సౌమ్య పల్మనాలజి, డాక్టర్ వెన్నెల పాతలజిస్ట్ , డాక్టర్ ఎం హరీష్ రోడ్ సేఫ్టీ మెడికల్ ఆఫీసర్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో కంచర్ల రామయ్యకు మంత్రి గొట్టిపాటి నివాళులు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 25)

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో విద్యారంగానికి కంచర్ల రామయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గారు కొనియాడారు. ఇటీవల కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ అధినేత, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రిగారైన కంచర్ల రామయ్య



పరమపదించారు. ఈ మేరకు బుధవారం నాడు మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు, అశోక్ రెడ్డి, మారిటైమ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య తదితరులు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ గారిని పరామర్శించారు. ఈ సందర్భంగా కంచర్ల రామయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల రామయ్య విద్యా రంగానికి అందించిన సేవలను నేతలు స్మరించుకున్నారు. ఎమ్మెల్సీ శ్రీకాంత్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# డిఏని జీతంలో కలిపి ఇవ్వాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 25)

గ్రామ రెవెన్యూ సహాయకులకు తెలంగాణలో ఇస్తున్న విధంగా టైం స్కేల్ జీతాలు డిఏని జీతంలో కలిపి ఇవ్వాలని కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి వీఆర్ఏ సంఘం జిల్లా నాయకురాలు పి జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు పాల్గొని ప్రసంగించారు. మనదేశంలో స్వాతంత్రం రాకపూర్వమే బ్రిటిష్ కాలం నుండి ప్రాణత్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు మొత్తం కూడా కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ నేపథ్యంలో రద్దు చేయడం జరిగింది. ఇలాంటి సందర్భంలో లేబర్ కోడ్స్ మొత్తాన్ని రద్దు చేయాలని, వీఆర్ఏలకు నైట్ డ్యూటీలు రద్దు, చేయాలని నామినిలను వీఆర్ఏలుగా గుర్తించాలని, ప్రమోషన్స్ ఇవ్వాలని శ్రీనివాసులు డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్రంలో గత వైసిపి పాలనలో వీఆర్ఏలకు జీతాలు పెంచకపోగా డిఏని ఎత్తివేసి ఒక్కో వీఆర్ఏ జీతాల్లో 12,000 నుండి 14 వేల రూపాయల కోత విధించారు. వీఆర్ఏల పోరాట ఫలితంగా 500 రూపాయలు డిఎ అని ఇచ్చినప్పటికీ జీతంలో కలపలేదు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టైం స్కేల్ జీతాలు, ప్రమోషన్స్, డిఎ జీతంలో కలపడం , వీఆర్ఏలుగా గుర్తించడం, విఆర్వో, అటెండర్, వాచ్మెన్, రికార్డ్ అసిస్టెంట్, డ్రైవర్, కంప్యూటర్, ఖాళీ పోస్టుల భర్తీ, అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇస్తారని గత 11 నెలలకు ఎదురుచూస్తున్నారు. ఈ సమస్య పరిష్కరించకపోగా నిబంధనలకు విరుద్ధంగా విఆర్ఎల్ పై నైట్ డ్యూటీలు, ఇసుక ర్యాంపులు, రైస్ మిల్లు వద్ద డ్యూటీలు, సర్వే డ్యూటీలు వంటి అదనపు పని భారం మోగినప్పటికీ టీఏ, డిఏలు చెల్లించడం లేదు. కేవలం 10,500తో బ్రతకలేక ఇబ్బందులు పడుతున్నారు. లేబర్ కోడ్స్ రద్దుతో పాటు వీఆర్ఏల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ముందుకు రావాలని చెప్పి కోరడమైనది. అనంతరం కలెక్టర్‌కి 9వ తేదీన జరిగే సమ్మెలో పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దానం, వి యేసు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ‘సంవిధాన్ హత్యా దివస్’




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 25)

మండల కేంద్రమైన ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నాటి ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను నిరశిస్తూ బుధవారం రోజున “సంవిధాన్ హత్యా దివస్” గా జరుపుకొనుట జరిగింది. దీనికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ జి సాయి సురేష్ అధ్యక్షత వహించి తన ప్రారంభ ఉపన్యాసంలో 1975 జూన్ 25న దారి తీసినటువంటి పరిస్థితులతో ఆనాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం 352వ ప్రకరణ ప్రకారము అత్యవసర అధికారాలను వినియోగించినదని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐక్యూఏసి కో ఆర్డినేటర్ సి హెచ్ మాణిక్యరావు మాట్లాడుతూ ఆనాడు ఇందిరాగాంధీ తన అధికారాన్ని నిలుపుకోవడం కోసం చేసిన దమనకాండలో సామాన్యులపై జరిగిన అకృత్యాల గురించి వివరించారు. రాజనీతి శాస్త్ర ఉపన్యాసకులు ఏ ముని శంకర స్వామి 352 ఆర్టికల్ గురించి, ఆనాడు ఇందిరాగాంధీ విధించిన 22 నెలల అత్యవసర పరిస్థితుల గురించి సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

## జడ్జి రూపశ్రీ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 25)

జాతీయ లోక్‌అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి బి. రూపశ్రీ పిలుపునిచ్చారు. బుధవారం కనిగిరి కోర్టు ఆవరణలో ఆమె మాట్లాడుతూ వచ్చే నెల 5న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించనున్నామని ప్రజలకు ఇదొక సువర్ణావకాశమని అన్నారు. కోర్టుల్లో ఎప్పటి నుంచో ఉన్న కేసులను రాజీ చేసుకొనుటకు లోక్ అదాలత్ పనిచేస్తుందని అధిక సంఖ్యలో క్రిమినల్, సివిల్, బ్యాంకులకు సంబంధించి కేసులను జాతీయ లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా బ్యాంక్ అధికారులకు, మున్సిపాలిటీ, బిఎస్ఎన్ఎల్ అధికారులకు సమావేశం నిర్వహించారు.

# పేదలకు సహాయం చేసేందుకు అవసరమైన మార్గదర్శకులను త్వరగా గుర్తించాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 25)

ప్రభుత్వ, ప్రైవేటు ప్రజల భాగస్వామ్యం (పి-4) పథకంలో భాగంగా పేదలకు సహాయం చేసేందుకు అవసరమైన ‘ మార్గదర్శ’కులను త్వరగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. ఈ దిశగా చేపట్టాల్సిన చర్యలపై బుధవారం ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ‘బంగారు కుటుంబాల’ కింద జిల్లాలో 74 వేలకు పైగా ఉన్నట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు కలెక్టర్ చెప్పారు. వివిధ ప్రభుత్వ పథకాలతో పాటు వీటికి అవసరమైన సహాయం చేసేలా మార్గదర్శకులను గుర్తించేందుకు ఆగస్టు 15వ తేదీ డెడ్ లైన్ కాబట్టి త్వరగా గుర్తించాలని స్పష్టం చేశారు. అదే సమయంలో బంగారు కుటుంబాలుగా పేర్కొన్న వాటిలో పొందగోరే సహాయాన్ని నిర్దిష్టంగా గుర్తించాలని ఆమె చెప్పారు. ఆ మేరకు మార్గదర్శకులను వాటితో అనుసంధానం చేయాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. జిల్లా స్థాయితో పాటు మండల స్థాయి అధికారులను కూడా మార్గదర్శకులుగా కొన్ని కుటుంబాలకు అనుసంధానం చేసి ఆయా కుటుంబాలు పేదరికం నుంచి బయటపడేలా సంబంధిత హోదాలోని అధికారులు నిరంతరం పర్యవేక్షించేలా తాను ఆదేశాలు జారీ చేస్తానని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్, బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, బంగారు బాల్యం కార్యక్రమం జిల్లా నోడల్ అధికారి గిరిధర్ శర్మ, ఇంచార్జ్ సిపిఓ స్వరూప రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# కమ్మవారిపల్లికి స్మశాన వాటిక దగ్గర నీటి సౌకర్యం

(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, జూన్ 25)

కమ్మవారిపల్లి గ్రామ స్మశాన వాటిక దగ్గర గత పదేళ్ల నుంచి నీటి సౌకర్యం లేక నిరుపయోగంగా ఉంది. ఇప్పుడు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో మండల నిధులతో నిర్మించడంతో కమ్మవారిపల్లి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# కూటగుండ్ల, ముప్పలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది






(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జూన్ 25)

మండలంలోని కూటగుండ్ల, ముప్పలపాడు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యాన శాఖ అధికారులు విష్ణుప్రియ కూటగుండ్ల గ్రామంలోని నిమ్మ తోటలు పరిశీలించారు. నిమ్మ తోటల యాజమాన్యం, సస్యరక్షణ పై రైతులకు అవగాహన కల్పించారు. నిమ్మ తోటలలో ముఖ్యంగా కొమ్మ ఎండు తెగులు సమస్య ఉందని గుర్తించి దాని నివారణకు ఎండిన కొమ్ములను కత్తిరించి ఆ గాయానికి మైలుతుతిని పేస్ట్ గా చేసి పూయాలని , అలానే కాపర్ ఆక్సిక్లోరైడ్ మందుని పిచికారీ చేయాలని సూచించారు. అలాగే గ్రామ రైతులకు ఉద్యాన శాఖ తరఫున వచ్చే పథకాలు, డ్రిప్ సబ్సిడీ వివరాలను తెలిపారు. ఉద్యాన శాఖ తరఫున పండ్లు కూరగాయలు, పూల తోటల పెంపకానికి ప్రభుత్వం 40 శాతం రాయితీ వస్తుందని, తోటల గల రైతులకు సేద్యపు కుంటలు సబ్సిడీలో కలవని, మల్చింగ్ వంటి పథకాలు కూడా ఉద్యాన శాఖ రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా డ్రిప్పులు, స్ప్రింక్లర్లు రాయితీలో ఉన్నాయని డ్రిప్పులకు 10 ఎకరాల వరకు పొలం గల రైతులకు 90 శాతం రాయితీ ఉందని తెలియజేశారు అలాగే ఎస్సీ ఎస్టీ రైతులకు 5 ఎకరాల వరకు పొలం గల వారికి 100% సబ్సిడీ కానీ జీఎస్టీ రైతు కట్టుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ ఉద్యాన సహాయకురాలు శారద, ఎంపీఈఓ అక్రమ్ పాల్గొన్నారు.

# 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న జనరల్ సమ్మెలో ఉపాధి కూలీలు పాల్గొనండి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 25)

ఏడాదికి ఉపాధి కూలీలకు సంవత్సరానికి100నుండి 200 రోజులు పని దినాలు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కేజీ మస్తాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోజు పొన్నలూరు మండలం తేటుపేట గ్రామంలో ఉపాధి కూలీలు పని వద్దకు వెళ్లి వారి యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు ఉపాధి కూలీలకు వేతనాలు 15 రోజుల లోపల ఇవ్వాలి, ఆ తర్వాత వడ్డీతో కలిపి ఉపాధి కూలీలు వేతనాలు ఇవ్వాలని చట్టం చెబుతున్న మాట అది అమలు అయ్యే విధంగా అధికారులు కూడా సహకరించాలని వారికి విజ్ఞప్తి చేశారు. సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి, పలుగు పార తట్ట మెడికల్ కిట్టు టెంటు ఇవ్వాలని చట్టం చెప్తుంది అది అమలు చేసినందుకు అధికారులు పూను కోవాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు. ఉపాధి కూలీలు ఐక్యంగా నిలబడి ఉపాధి పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీ మీద ఉందని అన్నారు. ప్లే సిప్లివ్వాలని, 2006వ సంవత్సరంలో ఇచ్చిన పనిముట్లు తప్ప ఇప్పటివరకు పనిముట్లు ఇవ్వలేదని తక్షణమే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# జువ్వలేరు, బుచ్చన్నపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంను నిర్వహించడం జరిగింది







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 25)

మండలంలోని జువ్వలేరు, బుచ్చన్నపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సీజన్ కి సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద రైతు వాటా ప్రీమియంను రైతులే స్వతహాగా ప్రీమియం చెల్లించి నమోదు చేసుకొనే అవకాశం ప్రభుత్వం కలిపించిందన్నారు. ప్రకాశం జిల్లా లో వరి, కంది, సజ్జ, నువ్వులు, మినుములు, పత్తి, ఎండుమిరప మొదలైన పంటలను పంట బీమా పథకం కింద ప్రభుత్వం అవకాశం కల్పించినట్లుగా తెలిపారు. ఈ పంటలన్నింటికీ బీమా చెల్లించేందుకు తుది గడువు జూలై 31 వరకు, వరి పంటకు ఆగస్టు 15వ తేదీ వరకు తుది గడువుగా ప్రకటించారు అని తెలియజేశారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకంలో భాగంగా ఖరీఫ్ 2025 పంటల బీమాకి నమోదు చేయదలసిన రైతులు పంటలు సాగు చేసిన తరువాత రైతు యొక్క ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం నకలు, పంట ధ్రువీకరణ పత్రము, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్ మొదలైనవి తీసుకొని మీ దగ్గరలో ఉన్నటువంటి మీ సేవా లేదా కామన్ సర్వీస్ సెంటర్ మొదలైన చోట్ల పంటల బీమా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పై పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా సాగు చేసిన పంటను ఈ పంట లో కూడా నమోదు చేసుకోవాలని రైతులను కోరారు. రైతు వాటా ప్రకారం చెల్లించాల్సిన ప్రీమియంపంటల వారిగా వరి పంటకు ఎకరానికి రూ.860లు, కంది పంటకు రూ.430లు, సజ్జ పంటకు రూ.156లు, మినుము పంటకు రూ.205లు, నువ్వుల పంటకు రూ.180లు, పత్తి పంటకు రూ.2,100లు, ఎండుమిరపకు రూ.4,500లు, ఒక ఎకరాకు చొప్పున చెల్లించి పంటల బీమా లో నమోదు చేసుకోగలరని రైతులకి సూచించారు. భూసార పరీక్షల వల్ల కలిగే ఉపయోగాలు పచ్చిరొట్ట ఎరువులు మరియు వాటి ఆవశ్యకతల గురించి రైతులకు తెలియజేశారు. మండల ఉద్యానవన అధికారి (ఇంచార్జ్) బి ధనలక్ష్మి మాట్లాడుతూ ఉద్యానవన శాఖ లో ఉన్నటువంటి పథకాలు గురించి తెలియజేశారు. మల్చింగ్ షీటు ఒక హెక్టార్ కి రూ.20,000 సబ్సిడీ ఇస్తారని తెలియజేశారు. పండ్ల తోటలైనటు వంటి మొదటి సంవత్సరంనకు దానిమ్మ రూ.30,000 బత్తాయి, నిమ్మ రూ.30,000, బొప్పాయి రూ.18,000 సబ్సిడీ ఇస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ, పశు సంవర్ధక వర్ధక సహాయకులు షేక్ మౌలాలి, నాగూర్ ఖీ, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 25)

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం పట్టణ పరిధిలోని కారుమూరి హనుమంతరావు నాయుడు కాలనీకి చెందిన లింగాల రాజ్యలక్ష్మి అనే మహిళ గత ఐదు నెలల క్రితం పక్షవాతం వచ్చి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుంది. దీంతో ఆర్గనైజేషన్ సభ్యులు భీమా కోటేశ్వరరావు సభ్యులకు తెలియ జేయడంతో ఆమె గృహంలో ఆమెకు కొంత ఆర్థిక సహాయాన్ని సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్ మాట్లాడుతూ పేదరికంలో ఉండి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆదుకోవడానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎల్లవేళలా ముందుంటుందని ఆయన తెలిపారు. అంతేగాక రాజ్యలక్ష్మి భర్త కర్లపాలెం తహసీల్దార్ కార్యాలయంలో గుమస్తాగా పని చేస్తూ 2011లో మరణించడం జరిగిందని, అప్పటినుండి రాజ్యలక్ష్మి కుటుంబానికి రావాల్సినటువంటి ఎటువంటి ప్రభుత్వ సహాయ సహకారాలు అందలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారికి రావాల్సిన సహాయ సహకారాలు అందిస్తే రాజ్యలక్ష్మి మెరుగైన వైద్య చికిత్స పొందగలదని ఆకాంక్షించారు. అనంతరం ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి ఎవరికి తోచినంత వారు సహాయం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బాపట్ల నియోజకవర్గంలోని నిరుపేదలకు ఎలాంటి ఆపద వచ్చినా, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా మేమున్నామంటూ ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా అండగా నిలుస్తున్నామని అన్నారు. రానున్న రోజులలో మరిన్ని స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు విన్నకోట శ్రీనివాసరావు, భీమా కోటేశ్వరరావు, బండ్రెడ్డి అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

## దేవేండ్ల శ్రీనివాస్ పిలుపు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జూన్ 25)



సీపీఐ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20 నుంచి 25 వరకు ఒంగోలులో జరగనున్నాయి. ఈ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం సీపీఐ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పూల సుబ్బయ్య పేరు ప్రకాశం జిల్లాలో ఒక ప్రేరణ, నీటి కోసం, రైతుల కొరకు, కార్మికుల హక్కుల కొరకు, ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం కొరకు ఆయన నడిపిన పోరాటాలు ప్రజల స్మృతి పథంలో నేటికి మసకబారలేదు. పేద ప్రజల కొరకు ఆయన చేసిన త్యాగానికి ప్రతీకగా పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ రూపంలో అమరమైంది అన్నారు. కళా సాంస్కృతిక రంగాలలో కూడా ప్రకాశం జిల్లా వన్నెకెక్కింది. ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి అవసరమైన కార్యాచరణ రూపొందిం చేందుకు సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలు ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో జరుగుతున్నాయి. ఈ మహదాశయం నెరవేరాలంటే ప్రజల అండ దండలు కావాలన్నారు. నేడున్న పరిస్థితుల్లో భారత కమ్యూనిస్టుపార్టీ ని బలోపేతం చేయాల్సిన కర్తవ్యం తాడిత, పీడిత, ప్రజానీకంపైన, కార్మిక వర్గంపై ఉన్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత వేగంగా ప్రజావ్యతిరేక విధానాల అమలుకు పూనుకుంటున్నాయి. దశాబ్ద కాలంగా దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీ, అయన పార్టీ దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, ప్రభుత్వ ఆస్తులన్నిటిని అదానీ, అంబానీలకు ధారాళంగా అమ్మి వేస్తున్నారు. పాలనంటే కార్పొరేట్లకు ఊడిగం చేయడమేనని నమ్మే స్థాయికి ప్రజలను నెట్టి వేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, నక్కా తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తుంది

## మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్

## మండల ఉద్యాన అధికారి వి విశాల్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 25)

మండలంలోని భీమవరం 1, 2 రైతు సేవా కేంద్రాల నందు బుధవారం రోజున పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్, మండల ఉద్యాన అధికారి వి విశాల్ పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో పచ్చి రొట్ట పంట విత్తనాలు సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు, పచ్చి రొట్టె పైరులను వేసుకోవడం వల్ల నేలలోని కర్బన శాతం పెరుగుతుందని తెలియజేశారు అలాగే నేలలో పోషకాలను తెలుసుకోవడానికి మట్టి పరీక్షలు చేస్తున్నట్టుగా తెలియజేశారు రైతులు ఎవరైనా ఆసక్తిగా ఉంటే తమ పొలాల్లోని మట్టిని తీసుకొచ్చి రైతు సేవ కేంద్రాలను సంప్రదించగలరని తెలియజేశారు, పచ్చిరొట్ట విత్తనాల కోసం రైతు సేవా కేంద్రాలలోని వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి రైతు వాటాగా చెల్లించవలసినటువంటి 50 శాతం చెల్లించి 50% సబ్సిడీ మీద విత్తనాలను తీసుకోవాలని రైతులకు సూచించారు. మండల ఉద్యాన అధికారి వి. విశాల్ మాట్లాడుతూ రైతులు ఆయిల్ పామ్, వెదురు పంటల సాగుపై ఆసక్తి చూపించాలని తెలిపారు అలాగే ఉద్యాన శాఖలో ఉన్నటువంటి వివిధ రకాల పథకాల గురించి వివరించారు, మండలంలో అధిక శాతం మామిడి కోతలు పూర్తయినందున రైతులు ముందస్తు కొమ్మ కత్తిరింపులను చేసుకోవాలని తెలియజేశారు, సాధారణంగా 7 నుంచి 8 నెలలు పూర్తయిన కొమ్మలు మాత్రమే పూతలు మరియు కాయలను కాస్తాయని, ఎండిన కొమ్మలు తెగులు సోకిన కోమ్మలు నేలకు వేలాడుతున్న కొమ్మలను మొక్క లోపల అడ్డదిడ్డంగా పెరిగినటువంటి కొమ్మలను కత్తిరించుకోవాలని తద్వారా చెట్టు లోపలికి గాలి వెలుతురు సూర్యరస్మి ధారాళంగా చేరుటకు నిటారు కొమ్మలను 2-3 అంగుళాలు కత్తిరించుకోవాలని తెలియజేశారు, ఇలా కత్తిరించిన కొమ్మలకు లీటర్ నీటికి మూడు గ్రాములు కాపర్ ఆక్సి క్లోరైడ్, 10 గ్రాములు యూరియాను కలిపి ద్రావణాన్ని కత్తిరించిన చెట్టు కొమ్మలపై స్ప్రే చేసుకోవడం వల్ల కొత్త చిగురులు తొందరగా వస్తాయని, తర్వాత పంటకు 7- 8 నెలల వయసు గల కొమ్మలు ఏర్పడతాయని తద్వారా అధిక దిగుబడిని సాధించవచ్చునని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో భీమవరం రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు శ్రీ చరిత, గ్రామ నాయకులు, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.






# ట్రాఫిక్ నియంత్రణకు 16 నూతన ద్విచక్ర వాహనాలు పంపిణీ



**జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**

**శిరస్త్రాణం(హెల్మెట్) శిరోధార్యంగా భావించి, ప్రమాదాల సమయంలో ప్రాణ రక్షణ పొందండి**

**రోడ్డు ప్రమాదాల నివారణే మా లక్ష్యం... జీవితం విలువైనది, జాగ్రత్త వహించండి**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 25)

ట్రాఫిక్ నియంత్రణ కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన 16 నూతన ద్విచక్ర వాహనాలను జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ఆఫీసు, మంగళగిరి నుండి వచ్చిన వాటిలో టీవీఎస్ అపాచీ ఆర్‌టిఆర్ 160 సీసీ ద్విచక్ర వాహనాలు 15, రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్ ఒకటి, ఈ వాహనాలకు సైరన్, బ్లింకర్స్, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టం, ప్రథమ చికిత్స కిట్, క్రౌడ్ కంట్రోల్ చేయడానికి అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించారన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ ద్విచక్ర వాహనాలు ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులకు మరింత వేగవంతంగా స్పందించే అవకాశాన్ని కల్పిస్తాయి. ప్రజలకు మెరుగైన సేవలందించడంలో ఇవి ఉపయోగపడతాయి. ట్రాఫిక్ నియంత్రణ, రోడ్ సేఫ్టీ, మరియు ప్రజలకు వేగవంతమైన సేవలందించడానికి ఈ ద్విచక్ర వాహనాలు ఎక్కడైనా త్వరగా చేరుకునే సామర్థ్యాన్ని కలిగి ఉండటంతో, ప్రమాద సంఘటనల సమయంలో తక్షణ చర్యలు తీసుకోవడం, ట్రాఫిక్ జాం సమస్యలు పరిష్కరించడం వంటి అంశాల్లో ఈ వాహనాలు ఎంతోగానో ఉపయోగపడుతాయని, విజిబుల్ పోలీసింగ్ పెరగడంతో ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తారని, ఎక్కడైనా ఫోర్ వీలర్ వెళ్ళలేని ప్రాంతాలలో టూ వీలర్స్ వెళ్ళి అక్కడ ట్రాఫిక్ సమస్యను తగ్గించి, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో పని చేస్తాయన్నారు. నూతన ద్విచక్ర వాహనాలు ట్రాఫిక్ క్రమబద్ధీకరించే పోలీస్ సిబ్బందికి వారి విధులు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని, వాటి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని, తలకు గాయాలు కాకుండా హెల్మెట్ రక్షణ కల్పిస్తుందన్నారు. కావున ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుంచి తమను తాము కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, తాలూకా సీఐ విజయకృష్ణ, ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణారెడ్డి, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.







# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచేందుకు ఆశా వర్కర్లకు అదనపు ఇన్సెంటివ్‌లు

**దాతల సహకారంతో డెలివరీకి రూ.1000 చొప్పున ఆశా వర్కర్లకు ఇన్సెంటివ్‌లు అందజేసిన మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**పేదలకు అన్ని సౌకర్యాలతో నాణ్యమైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**







(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 25)

పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంపునకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం కొండపి ప్రభుత్వ హాస్పిటల్‌లో ఎక్సరే విభాగాన్ని ప్రారంభించిన మంత్రి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచేందుకు ఆశా వర్కర్లకు అదనపు ఇన్సెంటివ్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల పెంపునకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఆశా వర్కర్లకి ప్రభుత్వం ఇచ్చే జీతం రూ.10,000 తో పాటు, దాతల సహకారంతో డెలివరీకి రూ.1000 చొప్పున ఇన్సెంటివ్‌లు అందజేస్తున్నాం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచేందుకు ప్రకాశం జిల్లాలో ఎమ్మెల్యేలు, టీడీపీ ఇన్ ఛార్జ్ లు పోటీ పడడం అభినందనీయం. ప్రజలకు తమ వంతు సాయం చేసేందుకు ప్రభుత్వంతో పాటు దాతలు ముందుకు రావాలి. పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. కొండపి పిహెచ్సిలో భవనాల రీమోడలింగ్ కోసం రూ. 50 లక్షల ప్రభుత్వ నిధులు కేటాయిస్తాం. దానితో పాటు ఆసు పత్రి పరిసరాల్లో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లకు ఇన్సెంటివ్ లు అందజేసిన దాతలకు, ప్రోత్సహించిన డాక్టర్లు, ఏఎన్ఎం లను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నేరం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 25)

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, చేయించుకున్నా చట్టరీత్యా నేరమని కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994 అమలుపై డివిజన్ స్థాయి మల్టీ మెంబర్ అథారిటీ సలహా కమిటీ సమావేశాన్ని ఆర్డీవో ఆఫీస్ లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గర్భస్థ శిశువులను కాపాడే బాధ్యత అందరిపై ఉందన్నారు. పిసి, పి. ఎన్.డి.టి చట్టం అమలు తీరు, స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ రెన్యువల్, ఆకస్మిక తనిఖీలు సంబంధిత అధికారులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించని కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆర్ఎంపీ వైద్యుల వైద్య చికిత్సలపై సంబంధిత అధికారులు పర్యవేక్షించాలన్నారు. లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్లపై డాక్టర్ల పై చర్యలు తీసుకోవాలన్నారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఒ డాక్టర్ సృజన మాట్లాడుతూ లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు.యాక్ట్ ఇంప్లిమెంట్ పై కమిటీ చేస్తున్న కార్యక్రమాలను ఆర్ డి ఒకు వివరించారు. కార్యక్రమంలో కమిటి లీగల్ సభ్యులు కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్,ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుమతి,కనిగిరి పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ ఎ.భాస్కర్ రావు, బంగారు బాల్యం సభ్యులు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్ పాల్గొన్నారు.

# పిల్లలకు సరైన పోషకాహారం అందించాలి

**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 25)

పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా వారికి సరైన పోషకాహారం అందించేలా శ్రద్ధ తీసుకోవడంతో పాటు బాల్య వివాహాల నియంత్రణ కు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, సిడిపిఓలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై ఆ శాఖ ద్వారా చేపడుతున్న 0 - 6 సంవత్సరాల పిల్లల ఆధార్ ఎన్రోల్మెంట్, అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి వసతి, మరుగుదొడ్ల మరమత్తులు, ఇంకుడు గుంతల నిర్మాణాల పురోగతి, బాల్య వివాహాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలు తదితర కార్యక్రమాల అమలు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భవతులకు నిర్దిష్ట సమయంలో సరైన పౌష్టికాహారం అందించి, మాతా శిశు మరణాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న పిల్లలకు కూడా పౌష్టికాహారం అందించి, వారు ఆరోగ్యకరంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా చేపడుతున్న పనులు పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. 0- 6 సంవత్సరాల పిల్లల ఆధార్ ఎన్రోల్మెంట్ వంద శాతం జరిగేలా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాల నియంత్రణ కు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి సువర్ణ, డిసిపిఓ దినేష్ కుమార్, సిడిపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# క్విస్ ఫార్మసీ కళాశాలలో రాజ్యాంగ హత్యా దినంపై అవగాహన కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 25)

స్థానిక వెంగముక్కపాలెంలోని క్విస్ కాలేజ్ అఫ్ ఫార్మసీ నందు రాజ్యాంగ హత్యా దినం పై అవగాహన కార్యక్రమాన్ని ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులకు ఘనంగా నిర్వహించారని కళాశాల ప్రెసిడెంట్ డాక్టర్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్టెప్ సీఈఓ శ్రీమన్నారాయణ పాల్గొని రాజ్యాంగ హత్యా దినం .. ఐ ఓట్ ఫర్ ష్యూర్" థీమ్‌తో దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డిస్ట్రిక్ట్ రెవిన్యూ ఆఫీస్ ఓబిలేసుగారు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు ప్రజాస్వామ్య దేశంలో మనందరం హాయిగా ఊపిరి పీల్చుకుంటున్నాము. ఈ స్వేచ్ఛయుత దేశంలో మన పాలకులు తప్పు చేస్తే తూర్పారా పట్టే స్వేచ్ఛ ఉంది. తప్పు చేయకపోయినా.. మనకు సదరు నాయకుడు ముఖం నచ్చకపోతే తిట్టే స్వేచ్ఛ ఇక్కడి ప్రజలకు మన భారత రాజ్యాంగం కల్పించింది. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను ప్రజల నుంచి దూరం చేసింది అప్పటి అర్ధ శతాబ్దం క్రితం దేశ ప్రజల గొంతును నొక్కేసింది. అత్యవసర పరిస్థితిని మనపై రుద్దింది. దేశానికి వెన్నుముక అయిన ప్రజాస్వామ్యంలో ఎమర్జన్సీ ఓ చీకటి అధ్యాయం అని చెప్పాలి. 1975లో భారత పౌరులపై అత్యవసర పరిస్థితి విధించడం అనేది ఓ పీడ కల అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ తహసీల్దార్ ఎర్రాయులు పాల్గొని భారత రాజ్యాంగము పై అవగాహనా కల్పించారు . కళాశాలల ప్రిన్సిపాల్ డా.కిషోర్ బాబు పాల్గొని ప్రతి విద్యార్థిని విద్యార్థి తప్పకూండా రాజ్యాంగము పై అవగాహనా అవసరమని తెలియజేసారు , అనంతరము ర్యాలీ నిర్వహించారు యువజన సంక్షేమశాఖ, సీఈఓ శ్రీమన్నారాయణ ,స్టెప్ అసిస్టంట్ మేనేజర్ రాజా ,పావని మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ధనమూర్తి,కళాశాల అధ్యాపక అధ్యాపకేతర ,ఏన్ ఎస్ ఎస్ వాలంటీర్లు , ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు



# ఉలవపాడు మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం

**- 40 అర్జీలు స్వీకరణ - సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ**

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 25)

మండల కేంద్రమైన ఉలవపాడు రెవెన్యూ కార్యాలయంలో బుధవారం కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరేడు రైతులు ఇండో సోలార్ పరిశ్రమలకు తమ భూములు ఎట్టి పరిస్థితిలో ఇవ్వబోమని సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ సమస్య గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అదే విధంగా మండలంలోని రైతులకు రైస్ కార్డులు, భూమి విస్తరణలో తప్పులు ఉన్న, చుక్కల భూములు, అసైన్మెంట్ భూములు, ఆన్లైన్ కానటువంటి భూములు, రీ సర్వేలో భూమి తగ్గిన సమస్యలు ఏమైనా ఉంటే ఈ గ్రీవెన్స్ లో అర్జీలు పెట్టుకోవచ్చని తెలియజేశారు. తద్వారా 40 అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, ఎంపీడీవో ఎన్. విజయ, ఎమ్మార్వో టి శ్రీనివాసరావు, వీఆర్వోలు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, మండల పరిధిలోని రైతులు పాల్గొన్నారు.





## పోతురాజు కాలువ పనులు పరిశీలించిన ఎమ్మెల్యేలు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 25)**

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఒంగోలు, సంతనూతలపాడు, మార్కాపురం ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్‌రావు, బిన్ విజయ్ కుమార్, కందుల నారాయణరెడ్డిలు ఒంగోలు నగరంలోని గుంటూరు రోడ్డు లోని పోతురాజు కాలువ జరుగుతున్న పనులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ పోతురాజు కాలువకు త్వరలోనే నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని ప్రభుత్వం తరుపున హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండారు మదన్, పోతినేని శ్రీనివాసరావు ఒంగోలు నగర పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పత్రికారంగానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

### రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు










**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 25)**

పత్రికా రంగానికి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు అన్నారు. బుధవారం స్థానిక విష్ణుప్రియ ఫంక్షన్‌హాలులో ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర 36వ మహాసభలు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడారు. సమాజంలో పాత్రికేయుల పాత్ర ఎంతో ముఖ్యమైందన్నారు. వారి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, బి ఎన్ విజయ్‌కుమార్, ఏపి మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, దర్శి టిడిపి ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, ఐజేయు జనరల్ సెక్రటరి బల్వీందర్ సింగ్ జమ్ము, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎస్ ఎన్ సిన్హా, జాతీయ కార్యదర్శి డి సోమసుందర్, ఏపియుడబ్ల్యుజె ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ సురేష్, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ వి రమణ, దాసరి కనకయ్య, ఏపి ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వెంకట్రావు, సరస్వతి విద్యాసంస్థల అధినేత ఏవి రమణారెడ్డి, పలువురు యూనియన్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ జిల్లాల నుంచి యూనియన్ నాయకులు, జిల్లాలోని వివిధ పత్రికల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 25)**

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ 2025 - 26 ఆర్థిక సంవత్సరం వార్షిక ప్రణాళిక లక్ష్యాల సాధనలో మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లని వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, బాపట్ల 2025- 26 ఆర్థిక సంవత్సరం వార్షిక ప్రణాళికను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు "ఒక ఇంటికి ఒక సుస్థిరమైన జీవనోపాధి లేదా పారిశ్రామికవేత్త" ను తయారు చేసే విధంగా వార్షిక ప్రణాళిక తయారు చేయడమైనదని ఆయన తెలిపారు. జిల్లాలో 15 శాతం వృద్ధి లక్ష్యసాధన దిశగా పి4 కుటుంబ సభ్యుల, స్వయం సహాయక సంఘ సభ్యుల జీవనోపాదులను మెరుగుపరిచే దిశలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా వివిధ శాఖలను సమన్వయం పరుచుకుంటూ లక్ష్యాలను నిర్దేశించటమైనదని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పి4 కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అట్టడుగున ఉన్న నిరుపేద కుటుంబాలను, అభివృద్ధి పదంలో నడిపేందుకు ధనికులు, పేదలను దత్త తీసుకొని అభివృద్ధిలోకి తీసుకొచ్చే కార్యక్రమం అని ఆయన అన్నారు. పేదలను బంగారు కుటుంబాలుగా, దత్తత తీసుకునే వారిని మార్గదర్శకులుగా పిలుస్తారని అన్నారు.జిల్లాలో 62 వేల 3 వందల 68 మంది బంగారు కుటుంబాలను ఎంపిక చేయడమైనదని తెలిపారు. మార్గదర్శకులుగా 3 వేల 5 వందల 24 మంది ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. 44 వేల మంది బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్ చేయడమైనదని తెలిపారు. డి ఆర్ డి ఏ ద్వారా పి4 కార్యక్రమంలో భాగంగా పవన్ అనే వ్యక్తికి 51 వేలు ఆర్థిక సహాయం అందించారని ఆయన తెలిపారు. బంగారు కుటుంబాలకు అందించిన సహాయాన్ని పి4 పోర్టల్ లో నమోదు చేయాలని ఆయన తెలిపారు. పీఎం సూర్యఘర్ పథకం కింద స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణ సదుపాయం కల్పించాలని ఆదిశగా ఎంపీడీవోలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకం కింద ఒక్కొక్క యూనిట్ కు 2 లక్షల 10 వేలు ఖర్చు అవుతుందని, అందులో సబ్సిడీ కింద 78 వేల రూపాయలు లబ్ధిదారుకు అందుతుందని, లబ్ధిదారులు 20 వేల రూపాయలు జమ చేయాలని, బ్యాంకు రుణం లక్ష 12 వేలు అని ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఈ పథకాన్ని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ పథకాన్ని ప్రతి స్వయం సహాయక గ్రూపు సభ్యులకు అందజేసినట్లయితే వారికి ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని ఆయన అన్నారు. ఎస్ హెచ్ జి గ్రూపులో 3 లక్షల 28 వేల మంది సభ్యులు బిసి, ఓసి కులాలకు చెందిన వారని అయన తెలిపారు. ఈ పథకాన్ని వారికి వర్తింపజేసినట్లయితే అనుకున్న వృద్ధి రేటు లక్ష్యాలను వేగంగా చేరుకోవచ్చు అని ఆయన తెలిపారు. ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులకు 3 కిలో వాట్ యూనిట్ ను అందజేయడానికి నిర్ధారించినట్లు తెలిపారు. 2025 - 26 సంవత్సరంనకు 47,500 మంది ఎస్ హెచ్ జి కుటుంబాలకు ఈ పథకం లక్ష్యంగా తీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ ఎస్ హెచ్ జి గ్రూపులకు ఈ పథకం ద్వారా 371 కోట్ల రూపాయలు సబ్సిడీ కింద లభిస్తుందని ఆయన తెలిపారు. బ్యాంకు రుణం సంవత్సరానికి 950 కోట్లని తెలిపారు. ప్రతి మండలానికి నెలకు 1500 యూనిట్ల స్థాపనకు లక్ష్యాలను నిర్దేశించడమైనదని ఆయన తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోలేని వారిపై అసహన వ్యక్తపరిచారు. ప్రతి సోమవారం పీజిఆర్ఎస్ కార్యక్రమంలో ఈ పథక పురోగతిపై సమీక్షిస్తామని ఆయన తెలిపారు. లక్ష్యసాధనలో చివరి ముగ్గురు పై చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన జి ఎస్ డి పి శాత లక్ష్యం చేరుకోవడంలో ఈ ఒక్క పథకం బాగా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ పథకంలో భాగంగా 8 వందల మంది వెండర్లను యాప్ లో నమోదు చేయడమైనదని ఆయన తెలిపారు. లబ్ధిదారుడు విక్రేతను నిర్ధారించుకున్న వెంటనే రుణం మొత్తం విక్రేత యొక్క బ్యాంక్ అకౌంట్ లో జమ కాబడుతుందని అన్నారు. 800 మంది విక్రేతలలో ఎక్కువమంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లాలో అందుబాటులో ఉండే విక్రేతలను ఏపీసీపీడీసీఎల్ ఎస్సీ ఆధ్వర్యంలో 20 మంది విక్రయతలను ఎంపిక చేయడమైనదని తెలిపారు. జిల్లాలోని విక్రేతలను ఎంచుకున్న యడల వారు అందుబాటులో ఉండి యూనిట్ స్థాపనను సకాలంలో పూర్తి చేస్తారని, భవిష్యత్తులో ఏమైనా సమస్యలు వచ్చిన ఎడల వారు త్వరగా స్పందించే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఇందుకుగాను ఎంపీడీవోలు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆగస్టు 15 లోపు 250 యూనిట్ల లక్ష్యాన్ని మొదట చేరుకున్న వారికి బంగారు పతకం, రెండవ స్థానం వారికి వెండి పతకం, మూడో స్థానం వారికి కాంస్య పతకం రాష్ట్ర మంత్రివర్యుల చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రంతో సత్కరిస్తామని ఆయన తెలిపారు. పీఎంఈజీపి, పీఎం ఎఫ్ఎంఈ పథక లబ్ధిదారులకు 35 శాతం, షెడ్ నెట్స్ కింద 50 శాతం సబ్సిడీ వస్తుందని ఆయన తెలిపారు. ఈ పథకము అమలులో కుటుంబాలకు జీవనోపాధి, ఉద్యోగ కల్పన జరుగుతుందని ఆయన తెలిపారు. స్టాండప్ ఇండియా పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ మహిళలకు 45 శాతం, బిసి, మైనారిటీల మహిళలకు 35% సబ్సిడీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రతి బ్యాంకుకు ఇద్దరు లబ్ధిదారులకు రుణ మంజూరు లక్ష్యంగా ఇచ్చిందని తెలిపారు. బాపట్ల జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న జిల్లా అని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు మోటారు వాహనంలను కొనుగోలు చేసి,ప్రయాణాల కింద ఉపయోగించుకోవచ్చు అని ఆయన అన్నారు. ఈ పథకము కేవలం మహిళలకు మాత్రమే వర్తిస్తుందని, లబ్ధిదారుల వయసు 60 సంవత్సరములు లోపు 18 సంవత్సరాలు పైన ఉండాలని తెలిపారు. పశుగ్రాస సాగు లక్ష్యం ముఖ్యమంత్రి మదిలోని ఒక విశిష్ట అంశమని, ప్రతి మండలంలో 500 ఎకరాలు పుశుగ్రాస సాగుకు సేకరించాలని, ఈ భూములను సాగు చేయడానికి ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలకు సూచించారు. మునగ చెట్ల పెంపకం, ఎమ్మెస్ ఎం ఇ, కోళ్ల పెంపకం, పాల జంతువులు, గొర్రెల పెంపకం మొదలగు పథకాలలో ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులకు రుణ సదుపాయం కల్పించే దిశగా మండల స్థాయి అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్లు పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ ప్రతినెలా ఒకటో తేదీ మొదలుకొని నాలుగవ తేదీలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఐదవ తేదీన పంపిణీ చేయబడని మొత్తమును బ్యాంకులకు చలాన్ రూపంలో జమ చేయాలని ఆయన తెలిపారు. ఆరవ తేదీ నుండి జమ చేయని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్సీ ఆంజనేయులు, డిపిఓ ప్రభాకర్, ముఖ్య ప్రణాళిక అధికారి షాలేం రాజు, బాపట్ల డిఎల్డిఈఓ విజయలక్ష్మి, చీరాల డి ఎల్ డి ఓ పద్మావతి, రేపల్లె డిఎల్డివో పద్మ, మున్సిపల్ కమిషనర్లు,అన్ని మండల స్థాయి అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారుల వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలి

### సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 25)**

ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి జిల్లా కలెక్టర్లకు సూచించారు. బుధవారం ఉదయం విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి సిసిఎల్ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి, వర్చువల్ గా అన్నీ జిల్లాల కలెక్టర్ల తో సమావేశమై పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తుల పెండేన్సి, ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్, వివిధ ప్రభుత్వ సంస్థలకు భూ కేటాయింపు, రీ సర్వే పురోగతి తదితర అంశాల పై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సిసిఎల్ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాల్లో ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఇంటిపట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియ పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. నివేశన స్థలాల కేటాయింపునకు సంబంధించి అందుబాటులో ఉన్న స్థలాల వివరాల డేటాను సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో జరుగుచున్న రీ సర్వే ప్రక్రియ పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్‌లో రెవెన్యూ సమస్యలపై వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో నాణ్యతతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌కు ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వర కుమార్, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, ల్యాండ్ సెక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## కంచర్ల రామయ్య విలేకరిగా పత్రికా రంగంలో మంచి పేరు పొందారు

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 25)**

కంచర్ల రామయ్య విలేకరిగా పత్రికా రంగంలో మంచి పేరు పొందారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఇటీవల మరణించిన ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు, సీనియర్ జర్నలిస్ట్ కంచర్ల రామయ్య చిత్ర పటానికి బుధవారం నాడు కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో మంత్రులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ముత్తుముల అశోక్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, మ్యారిటైమ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య పూల మాలలు వేసి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి మాట్లాడుతూ... కంచర్ల రామయ్య మృతి బాధాకరమన్నారు. రామయ్య ఈనాడు విలేకరిగా పత్రికా రంగంలో మంచి పేరు పొందారని, కందుకూరులో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజి నెలకొల్పి ప్రకాశం జిల్లా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అతి తక్కువ ఫీజులకే ఇంజనీరింగ్ విద్యను అందించారని అన్నారు. రామయ్య వివిధ రంగాల ద్వారా అందించిన సేవలు చిరస్మరణీయమని మంత్రి కొనియాడారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# దేవరకొండ రత్తమ్మ హత్య కేసులో

# రూ.8.25 లక్షల రిలీఫ్ మంజూరు

### చిన్న కూతురు దుర్గకు ప్రభుత్వ ఉద్యోగం

### పెద్ద కూతురు నాగమణికి ఎస్సీ ఎస్టి స్పెషల్ మంత్లీ పెన్షన్

### పెన్షన్ ఉత్తర్వులు దళిత నేత నీలం సమక్షంలో అందచేసిన జిల్లా కలెక్టర్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 25)**

చీమకుర్తి కి చెందిన దేవరకొండ రత్తమ్మ అను ఎస్టి ఎరుకుల కులానికి చెందిన మహిళ హత్య కేసు లో మూడేళ్లు దళిత నేత నీలం నాగేంద్ర పోరాట ఫలితంగా బాధిత కుటుంబానికి రూ.8.25 లక్షల రిలీఫ్ మంజూరు జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయ మంజూరు చేసారు. అలాగే చిన్న కుమార్తె పాలపర్తి దుర్గ కు ప్రభుత్వ ఉద్యోగం పెద్ద కుమార్తె పేరం నాగమణి కి ఎస్సీ ఎస్టి స్పెషల్ మంత్లీ పెన్షన్ దళిత నేత నీలం నాగేంద్రరావు సమక్షంలో జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయ బుధవారం కలెక్టరేట్ లో బాధిత మహిళలకు అందచేశారు. చీమకుర్తి పట్టణంలో నివసించే దేవరకొండ రత్తమ్మ అను ఎస్టి ఎరుకుల కులానికి చెందిన మహిళా బిసి కులానికి చెందిన మరొక వ్యక్తి తో సహజీవనం చేసేది ఈ క్రమంలో 2022 సంవత్సరం ఫిబ్రవరి 14 న దేవరకొండ రత్తమ్మ హత్య జరిగింది మొదట ఈ కేసు ను చీమకుర్తి పోలీస్ వారు సాధారణ హత్య కేసు గా నమోదు చేసారు. అంతట హతురాలి కుమార్తెలు తమకు న్యాయం చేయాలని దళిత నేత నీలం నాగేంద్రరావుని ఆశ్రయించారు. అంతట చీమకుర్తి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించి అప్పటి ఒంగోలు డిఎస్పీతో నీలం నాగేంద్రరావు మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ కులానికి చెందిన వారు ఎవరైనా ఇతర కులానికి వారి వల్లన హత్య కు గురైతే ఎస్సీ ఎస్టీ యాక్ట్ వర్తిస్తుందని డిఎస్పీ కు వివరించారు. అంతట ఈ హత్య కేసును ఎస్సీ, ఎస్టీ యాక్ట్‌గా మారుస్తూ కోర్ట్ లో మెమో వేయించారు. ఎస్సీ, ఎస్టీ కోర్ట్ లో విచారణ జరిగి ఈ కేసులో నిందితుడు అయినా గజ్జల శీను అనే వ్యక్తికి యావజ్జీవ శిక్ష గత సంవత్సరం విధించారు. కానీ ఈ కేసులో రిలీఫ్ మంజూరు చేయడానికి వివాహిత కుమార్తెలు అర్హుల కాదా అనే సంశేయంతో రెవిన్యూ అధికారులు కాలయాపన చేసారు. ఎట్టకేలకు 2023 సంవత్సరంలో ముగ్గురు కుమార్తెలు ఏకైక కుమారుడు దేవరకొండ శివ కు దళిత నేత నీలం నాగేంద్ర రిలీఫ్ మంజూరు చేయించి వివాదాలు లేకుండా పంపిణి చేయించారు. కానీ వివాహలై వేరే కాపురాలు చేస్తున్న కుమార్తెలకు ఉద్యోగం పెన్షన్ ఇవ్వడానికి నిబంధనల పేరుతో కలెక్టరేట్ వారు కొర్రిలు వేశారు. చీమకుర్తి తహసీల్దార్ మూడు సార్లు పంపించిన రిపోర్ట్ ను వెనక్కి పంపించారు. తహసీల్దార్ ను కాదని మరల ఒంగోలు ఆర్డిఓ ఆర్డిఓ విచారకు ఆదేశించారు. పూర్వపు ఆర్డిఓ సుబ్బారెడ్డి పంపించిన రిపోర్ట్ ను కూడా కలెక్టరేట్ వారు పరిగణలోకి తీసుకోలేదు. దళిత నేత నీలం నాగేంద్ర రావు కలెక్టర్ తమిమ్ అ అన్సరియా జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ ను కలిసి ఎస్సీ ఎస్టీ అమెండ్మెంట్ యాక్ట్ మరియు ప్రస్తుత అమలు లో ఉన్న రిలీఫ్ చట్టాల ప్రకారం వివహిత కుమార్తెలు ఉద్యోగాలకి పెన్షన్స్ పొందటానికి అర్హులేనని సంబందించిన జివో లు చూపించారు. గతం లో కలెక్టరేట్ వారు చీరాల దేవరకొండ సుబ్బులు 2017లో జరిగిన హత్య కేసులో వారి కుమార్తెలకు ఇచ్చిన ఆర్డర్ కాపీ లను జాయింట్ కలెక్టర్ కు చూపించారు. అంతట పరస్తుత ఒంగోలు ఆర్డిఓ ప్రసన్న లక్ష్మి మరల విచారణ జరిపి రిపోర్ట్ పంపించారు. ఎట్టకేలకు దళితనేత నీలం నాగేంద్రరావు మూడేళ్ళ పోరాట ఫలితముగా ఎస్టీ ఎరుకల కులానికి చెందిన దేవరకొండ రత్తమ్మ హత్య కేసు లో రిలీఫ్ రూ.8.25 లక్షలు, చిన్న కుమార్తె పాలపర్తి దుర్గ కు ప్రభుత్వ ఉద్యోగం పెద్ద కుమార్తె పేరం నాగమణికి ఎస్సీ,మ ఎస్టీ స్పెషల్ మంత్లీ పెన్షన్ మంజూరైంది. హాతురాలు రతమ్మ ముగ్గురు కుమార్తెలు కొడుకు శివకు కూడా చీమకుర్తిలో నీలం విజ్ఞప్తి మేరకు నలుగురికి ఇంటి స్థలాలు జిల్లా కలెక్టరు మంజూరు చేశారు. సదరు ఉత్తర్వుల కాపీలను బుధవారం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయ దళితనేత నీలం సమక్షంలో బాధిత మహిళకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాల మహా నాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపూడి యువకుడి హత్య కేసు ముద్దాయిలు అరెస్ట్

### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్




**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జూన్ 25)**

మండలంలోని ఎంఈఓ కార్యాలయంలో పనిచేస్తున్న కొల్లా రాజశేఖర్ హత్య కేసులో ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసు వివరాలు వెల్లడించారు. ఈనెల 18వ తేదీన మర్రిపూడి కొండ దగ్గర హత్య చేయడం జరిగిందన్నారు. మృతుడికి గే లక్షణాలు కలిగి ఉన్నందున ముద్దాయి అయిన జగన్నాథం జయసింహ మృతుడితో ఒకటిన్నర సంవత్సరం నుండి పరిచయం ఉంది. ఈ మధ్యకాలంలో పొదిలిలో ఒక ఫంక్షన్‌లో కలిసినప్పుడు జగన్నాథం జయసింహ, కొల్ల రాజశేఖర్‌తో మనము ఇద్దరమూ ఈ రోజు కలుద్దామని తెలుపగా ఇక వద్దు ఇంతటితో ఆపి వేద్దాము అని చెప్పడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. అది మనసులో పెట్టుకొని కొల్ల రాజశేఖర్‌ని మర్రిపూడి కొండ దగ్గరకు ఫోన్ చేసి రమ్మని, ఇదే లాస్ట్ ఈ ఒక్క సారి కలుద్దామని అనగా ఇప్పటి నుంచి ఇలాంటి విషయాలు ఏమీ వద్దు అని కొల్ల రాజశేఖర్ జగన్నాథం జయసింహ కి స్పష్టం చేశారు. మరో సారి కలుద్దామని చెబితే అందరికి నువ్వు గే అన్న విషయం చెబుతానని, పెళ్ళి కూడా కాకుండే చేస్తానని గట్టిగా చెప్పాడు. దీంతో ఎలాగైనా అతడిని తప్పించాలని ప్లాన్‌తో వచ్చిన జగన్నాదం జయసింహ, పల్లా అనుష ఇద్దరు కలిసి బండరాయితో కొట్టి కారుతో అటు ఇటు తొక్కించి చనిపోయాడని నిర్ధారించుకొన్న తరువాత పారిపోయారన్నారు. హత్య జరిగిన వెంటనే తమ టీమ్ కొండపి సీఐ సోమశేఖర్, మరిపూడి ఎస్ఐ రమేష్ బాబు దర్యాప్తు చేపట్టి మర్రిపూడి కొండ దగ్గర ముద్దాయిలు తిరుగుతుండగా అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపి సీఐ సోమశేఖర్, మర్రిపూడి యస్ఐ రమేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ ఇన్‌స్పెక్టర్‌లుగా పదోన్నతి అభినందించిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 25)**

ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందిలో ఆరుగురు కానిస్టేబుళ్లను హెడ్ కానిస్టేబుళ్లుగా, నలుగురిని అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ల నుంచి సబ్-ఇన్స్పెక్టర్ల గా పదోన్నతి కలిగి నియామక పత్రాలను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ పదోన్నతితో అందించారు. మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పోలీసుశాఖ ప్రతిష్ట పెంచాలి, ప్రజలకు ఇంకా మెరుగైన సేవలంచించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రకాశం జిల్లాలో ఖాళీల ఆధారంగా నలుగురిని అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ల నుంచి సబ్-ఇన్స్పెక్టర్ల గా గుంటూరు రేంజ్ ఐజీ శ్రీ సర్వ శ్రేష్ట త్రిపాఠి ఐపియస్ గారు పదోన్నతి కల్పించారు. ఆరుగురు ఎఆర్ కానిస్టేబుళ్లను హెడ్ కానిస్టేబుళ్లుగా జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ పదోన్నతి కల్పిస్తూ బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో వారికి పదోన్నతి ఉత్తర్వులను అందజేశారు. పదోన్నతులు పొందిన వారిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారితో మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదోన్నతి లభించడం విధి నిర్వహణలో బాధ్యతను మరింత పెంచుతుందని, పోలీస్ శాఖ గౌరవం, ప్రతిష్ట పెరిగే విధంగా బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల నుంచి మన్ననలు అందుకోవాలన్నారు. ప్రజలు పోలీసులపై వుంచిన నమ్మకానికి తగ్గట్లుగా పనిచేయడంతో పాటు, భాధ్యతయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే బాధితులకు అండగా ఉంటూ, వారికి న్యాయం చేయాలని, పోలీస్ శాఖ ప్రతిష్ట ఇనుమడింప చేసేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. విధి నిర్వహణలో శాఖాపరమైన సహకారం అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పదోన్నతి పొందిన పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీకి ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఏఎస్సై నుంచి ఎస్సైగా పదోన్నతి పొందిన వారిలో ఏఎస్సై వీజే భరత్ రెడ్డి, కె సిలువ రాజు, ఏఎస్ఐ కె వెంకటరావు, ఏఎస్సై రమేష్ బాబు, ఏఆర్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన వారిలో ఏపీఆర్ఎస్ అర్జునరావు, శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, పి రాజారావు, కోటేశ్వరులు, లక్ష్మీనారాయణ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఏవో రామ్మోహన్‌రావు, ఆర్ఐలు రమణరెడ్డి, సీతారామిరెడ్డి, డిపిఓ సిబ్బంది రవి కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## రైలు నుంచి జారిపడి వృద్ధుడి మృతి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 25)**

ఒంగోలు, కరవది రైల్వే స్టేషన్‌ల మధ్య కేఎం నం. 290/27-29 ఎగువ లైన్లో ఒంగోలు రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నెంబర్ 3 నందు ట్రైన్ నెంబర్ 15930 తిన్ సుకీయ టు తంబరం రైలు బండి నుండి జారుపడి గుర్తుతెలియని సుమారు 60-65 సం,, వయస్సు కలిగిన మగ మనిషి మృతిచెందాడని ఆర్‌పి ఎస్ఐ మధుసూదన్‌రావు తెలిపారు. తెలుపు రంగు చొక్కాపై మెరూన్ కలర్ డిజైన్ కలిగిన నిండు చేతుల చొక్కా.2. గ్రే కలర్ నిక్కర్ ధరించి ఉన్నాడు. కుడి రొమ్ము పైన పుట్టుమచ్చ, ఎడమ కాలర్ బోన్ పై పుట్టుమచ్చ ఉందన్నారు. మృతుడుని గుర్తించడానికి ఎటువంటి ఆధారాలు దొరకలేదన్నారు. మృతుని వివరాలు తెలిసిన వారు ఒంగోలు రైల్వే పోలీసు వారికి సమాచారం ఒంగోలు జీఆర్‌పి 9440627647 కు తెలియజేయాలని కోరారు.

## భూములు ఇచ్చే ప్రతి రైతుకు న్యాయం చేస్తాం

### పారిశ్రామిక అభివృద్ధికి అందరూ సహకరించాలి

### ఉద్యోగాలలో స్థానికులకే ప్రాధాన్యం

### రైతుల సమస్యలనీ పరిష్కరిస్తాం

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు






**(షణ్ముఖ వెలుగు, గుడ్లూరు, జూన్ 25)**

గుడ్లూరు మండలం రావూరు గ్రామంలో బుధవారం సాయంత్రం గ్రామసభ జరగా జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశ్రామిక అభివృద్ధి కోసం భూములు ఇచ్చే ప్రతి రైతుకు న్యాయం చేస్తామని, ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన తర్వాత స్థానిక యువతకు ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే భూములు కోల్పోయిన రైతులకు ఇచ్చే పరిహారాన్ని పెంచి రైతులకు న్యాయం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ముందుగా గ్రామ రైతుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చినచో ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రైతులకు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూములు ఇచ్చే రైతులందరూ న్యాయం చేస్తామని, రైతులకు ఇచ్చే నష్టపరిహారం విషయంలో స్థానిక ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో రైతులందరికీ న్యాయం చేసేందుకు కృషి చేశారని తెలిపారు. స్థానికంగా ఇండోసోల్, బిపిసిఎల్ పరిశ్రమల్లో ముందుగా స్థానిక యువతకు ఉద్యోగాలు వచ్చే విధంగా తప్పనిసరిగా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, స్థానిక ఎమ్మార్వో విజయ్ భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.




